www.vishalabharati.com
epaper.vishalabharati.com

బుధవారం, హైదరాబాద్
4 నవంబర్ 2026
సంపుటి:4 సంచిక: 298

విశాల భారతి

తెలుగు దినపత్రిక



మాట నిలబెట్టుకున్న కేటీఆర్

- మస్కట్‌లో చిక్కుకున్న లక్ష్మిని కేటీఆర్ స్వదేశానికి రప్పించారు
- నెల రోజుల్లో తల్లిని తీసుకొస్తానన్న హామీని నెరవేర్చారు
- ఉపాధి పేరుతో మోసపోయి లక్ష్మి మస్కట్‌లో ఇబ్బందులు పడ్డారు
- పాస్‌పోర్టు స్వాధీనం చేసుకుని యజమాని పంపించేందుకు నిరాకరించారు
- సెప్టెంబర్ 29న కుమారుడు రాజు కేటీఆర్‌ను కలిసి సాయం కోరారు
- హైదరాబాద్‌లో కేటీఆర్‌ను కలిసి లక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు

03

పొత్తా.. పోటీనా..?

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీపీఐ మద్దతుపై కాంగ్రెస్‌లో సందిగ్ధత

రెండు ఎమ్మెల్సీ పదవుల హామీ నెరవేర్చాలని సీపీఐ డిమాండ్


- నవంబర్ 5న సీఎం రేవంత్‌తో సీపీఐ నేతల భేటీ
- వరంగల్-ఖమ్మం-నల్లగొండ స్థానంలో జయసారధి రెడ్డి పోటీపై చర్చ
- రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీకి సీపీఎం సిద్ధం
- కాంగ్రెస్‌కు సీపీఐ మద్దతు ఎన్నికల్లో కీలకంగా మారింది



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ సచివాలయంలో విద్యుత్ వినియోగం ఏ స్థాయిలో ఉంటుందో సెప్టెంబర్ నెల బిల్లును పరిశీలిస్తే అర్థమవుతుంది. ఆ నెలలో మొత్తం 4 లక్షల 87 వేల 565 యూనిట్ల విద్యుత్ వినియోగమైంది. ఒక్కో యూనిట్‌కు సగటున 8 రూపాయల 80 పైసల చొప్పున లెక్కిస్తే విద్యుత్ ఛార్జీలు 42 లక్షల 90 వేల 572 రూపాయలుగా నమోదయ్యాయి. అయితే డిమాండ్ ఛార్జీలు, టీవోడీ ఛార్జీలు, ఎలక్ట్రిసిటీ డ్యూటీ, ఏసీడీ సర్‌చార్జి, లేట్ పేమెంట్ ఫీజు వంటి ఇతర ఛార్జీలు కలిపి మొత్తం సెప్టెంబర్ నెల బిల్లు 69 లక్షల 44 వేల 865 రూపాయలకు చేరింది. ఈ బిల్లు చెల్లించడానికి అక్టోబర్ 15 చివరి తేదీగా నిర్ణయించారు. పెనాల్టీతో కలిపి అక్టోబర్ 30లోపు చెల్లించాల్సి ఉంది. అయినప్పటికీ బిల్లు చెల్లింపు జరగకపోవడం, విద్యుత్ సరఫరా కూడా నిలిపివేయకపోవడం వ్యవస్థలోని జవాబుదారీతనంపై అనేక సందేహాలను రేకెత్తిస్తున్నది. సచివాలయం విద్యుత్ బకాయిలు కేవలం ఒక్క నెలకు సంబంధించినవి కావు. గత రెండేళ్లుగా పేరుకుపోతున్న బకాయిలు సెప్టెంబర్ నెల బిల్లు జనరేట్ అయ్యే సమయానికి ఏకంగా 24 కోట్ల 66 లక్షల 48 వేల 161 రూపాయలకు చేరుకున్నాయి. దీనికి సెప్టెంబర్ నెల బిల్లు 69 లక్షల 44 వేల 865 రూపాయలను కలిపితే మొత్తం పెండింగ్ మొత్తం 25 కోట్ల 35 లక్షల 93 వేల 26 రూపాయలుగా నమోదైంది. ప్రతి నెలా విద్యుత్ వినియోగాన్ని దక్షిణ డిస్కం అధికారులు నమోదు చేస్తున్నారు. మీటర్ రీడింగ్ తీసి బిల్లులు జనరేట్ చేసి సచివాలయానికి అందిస్తున్నారు. అయితే బిల్లులు చెల్లించారా లేదా అనే మిగతా 2లో..

తెలంగాణలో సామాన్య ప్రజలకు విద్యుత్ బిల్లుల విషయంలో ఒక నిబంధన.. ప్రభుత్వ కార్యాలయాలకు మరో నిబంధన అమలవుతున్నట్టుగా కనిపిస్తున్నది. ఒక్క నెల కరెంటు బిల్లు ఆలస్యమైతే సాధారణ వినియోగదారుల ఇళ్లకు విద్యుత్ సరఫరా నిలిపివేసే అధికారులు.. రాష్ట్ర పరిపాలనకు కేంద్రంగా ఉన్న సచివాలయం విషయంలో మాత్రం రెండేళ్లుగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నా ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీస్తున్నది. నిత్యం లక్షలాది యూనిట్ల విద్యుత్ వినియోగించే తెలంగాణ సచివాలయం.. తన విద్యుత్ బిల్లులను చెల్లించకుండా బకాయిలను పాతిక కోట్ల రూపాయలకు పైగా పెంచుకోవడం రాష్ట్ర ఆర్థిక నిర్వహణలోని నిర్లక్ష్యాన్ని స్పష్టంగా బయటపెడుతున్నది. ప్రజలకు క్రమశిక్షణ నేర్పాల్సిన ప్రభుత్వ కార్యాలయాలే విద్యుత్ బిల్లుల చెల్లింపులో నిర్లక్ష్యం వహిస్తుండటం విస్మయాన్ని కలిగిస్తున్నది.



టౌన్‌ప్లానింగ్ కాదు.. వసూళ్ల ప్లానింగ్!

- ఆల్విన్ కాలనీ సర్కిల్-51లో ఇన్‌చార్జి టీపీఎస్ ఆగడాలు
- 'ప్రైవేట్ సైన్యం'తో అక్రమ నిర్మాణాల వద్ద విచ్చలవిడి దందాలు
- పొలిటికల్ హస్తం.. ఇన్‌చార్జిల పర్యవేక్షణ లేమితో అక్రమార్కులకు పండుగే!

04



రూ.6.78 కోట్ల నకిలీ కరెన్సీ ముఠా గుట్టురట్టు

- నలుగురు అరెస్ట్.. మరో ముగ్గురు పరారీ
- కుంట్లూరులో నకిలీ నోట్ల తయారీ కేంద్రం గుర్తింపు
- పోలీసులుగా నటిస్తూ ప్రజలకు కుచ్చుటోపీ

06



వరంగల్ ఎమ్మెల్సీ టికెట్‌పై సస్పెన్స్!

- వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఎమ్మెల్సీ అభ్యర్థిపై బీఆర్ఎస్‌లో చర్చ
- ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మరో అవకాశం ఇవ్వాలని కొందరి డిమాండ్
- బీసీ ఓటర్ల కోసం సుందర్‌రాజ్ పేరును పరిశీలిస్తున్న నేతలు
- రాకేశ్‌రెడ్డిని తిరిగి బీజేపీలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు
- రాకేశ్‌రెడ్డి బీజేపీలో చేరతారనే ప్రచారంతో మారుతున్న సమీకరణాలు
- కాంగ్రెస్ ఇప్పటికే రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించింది


02



విశాల భారతి కథనానికి అధికారుల తక్షణ స్పందన

- ప్రజా సమస్యను వెలుగులోకి తెచ్చిన విశాల భారతి
- రంగంలోకి దిగిన రవాణా శాఖ!
- కురవిలో బడి పిల్లల వాహనాలపై ఆర్టీఏ ప్రత్యేక తనిఖీలు

04



కాలేజీలపై ఎల్‌నినో ఎఫెక్ట్

- ఎల్ నినో ప్రభావంతో హైదరాబాద్‌లో నీటి కొరత
- నారాయణ, శ్రీచైతన్య కాలేజీలకు దీపావళి సెలవులు
- మాదాపూర్, హైటెక్ బ్రాంచ్‌లకు సెలవుల ప్రకటన
- విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించనున్న కాలేజీలు
- హాస్టళ్లకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా కష్టతరం
- మిగతా కాలేజీలు కూడా ఆన్‌లైన్ బాట పట్టే అవకాశం

విశాలభారతి, స్టేట్ బ్యూరో: హైదరాబాద్‌లో ఎల్ నినో ప్రభావం క్రమంగా కనిపిస్తోంది. ఇప్పటికే నగరంలోని పలు ప్రాంతాల్లో నీటి కొరత సమస్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుండగా, ఇప్పుడు ఈ ప్రభావం విద్యాసంస్థలకు కూడా విస్తరించింది. ముఖ్యంగా ప్రైవేట్ కాలేజీలు, హాస్టళ్ల నిర్వహణపై నీటి సంక్షోభం తీవ్ర ప్రభావం చూపిస్తోంది. తాజాగా నారాయణ, శ్రీ చైతన్య విద్యాసంస్థలు తమ మాదాపూర్, హైటెక్ సిటీ బ్రాంచ్‌లలో చదువుతున్న విద్యార్థులకు దీపావళి సెలవులు ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది. నీటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందుల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయా కాలేజీల యాజమాన్యాలు తల్లిదండ్రులకు సమాచారం అందించాయి. సాధారణంగా పండుగల సమయంలో సెలవులు ప్రకటించడం సహజమే అయినప్పటికీ, మిగతా 3లో..

4 డిమాండ్లపై ఏం చేద్దాం?


- రెండు డీఏలు పరిష్కారమైనా ఉద్యోగుల అసంతృప్తి కొనసాగుతోంది
- పీఆర్సీ నివేదిక ఆలస్యంపై ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది
- నవంబర్ 6న జేఏసీ విస్తృత స్థాయి సమావేశం జరగనుంది
- సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు
- ఉద్యోగుల హెల్త్ స్కీమ్‌ను పకడ్బందీగా అమలు చేయాలని కోరుతున్నారు
- వారానికి ఐదు పని దినాల విధానం అమలు చేయాలని కోరుతున్నారు

02

సచివాలయం కరెంటు కహానీ!

- తెలంగాణ సచివాలయం రెండేళ్లుగా కరెంటు బిల్లులు చెల్లించలేదు
- నెలకు సగటున రూ.70 లక్షల విద్యుత్ వినియోగం
- సెప్టెంబర్ నెల బిల్లు రూ.69.44 లక్షలకు చేరింది
- పాత విద్యుత్ బకాయిలు రూ.24.66 కోట్లు పేరుకుపోయాయి
- మొత్తం పెండింగ్ బిల్లు రూ.25.35 కోట్లకు చేరింది
- బిల్లులు చెల్లించకపోయినా విద్యుత్ సరఫరా కొనసాగుతోంది


విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలంగాణలో సామాన్య ప్రజలకు విద్యుత్ బిల్లుల విషయంలో ఒక నిబంధన.. ప్రభుత్వ కార్యాలయాలకు మరో నిబంధన అమలవుతున్నట్టుగా కనిపిస్తున్నది. ఒక్క నెల కరెంటు బిల్లు ఆలస్యమైతే సాధారణ వినియోగదారుల ఇళ్లకు విద్యుత్ సరఫరా నిలిపివేసే అధికారులు.. రాష్ట్ర పరిపాలనకు కేంద్రంగా ఉన్న సచివాలయం విషయంలో మాత్రం రెండేళ్లుగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నా ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీస్తున్నది. నిత్యం లక్షలాది యూనిట్ల విద్యుత్ వినియోగించే తెలంగాణ సచివాలయం.. మిగతా 3లో..



మెప్మా అధికారిపై ఏసీబీ గురి!

- మెప్మా అదనపు డైరెక్టర్ యాదగిరిరావుపై ఏసీబీ కేసు నమోదు
- హైదరాబాద్‌తో పాటు పది ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు
- ఇప్పటివరకు రూ.4.75 కోట్ల ఆస్తులు గుర్తించిన అధికారులు
- 1.7 కిలోల బంగారం, మూడు కిలోల వెండి స్వాధీనం
- కుమారుడి పెట్టుబడులు, బినామీ ఆస్తులపై ఏసీబీ ఆరా
- సదాశివపేటలో రూ.20 వేల లంచం తీసుకుంటూ ఏఓ అరెస్ట్

03



తుమ్మిడిహట్టిపై రేవంత్ ఫోకస్

- తుమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణంపై సీఎం రేవంత్ ప్రత్యేక దృష్టి
- ముంపు భూములకు పరిహారం చెల్లించేందుకు తెలంగాణ సంసిద్ధత
- 148 మీటర్ల బదులు 152 మీటర్ల ఎత్తుకు రాష్ట్రం ప్రతిపాదన
- మహారాష్ట్ర సీఎం ఫడణవీస్‌తో రేవంత్ ఇప్పటికే చర్చలు జరిపారు
- బ్యారేజ్ ఎత్తు, ముంపుపై సంయుక్త కమిటీ అధ్యయనం చేయనుంది
- ప్రాజెక్టుకు తుది అనుమతులు రావాల్సి ఉండటంతో కొనసాగుతున్న చర్చలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ ఉత్తర ప్రాంత సాగునీటి అవసరాలకు కీలకంగా భావిస్తున్న తుమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణంపై ప్రభుత్వం మరోసారి దృష్టి సారించింది. ముఖ్యంగా మహారాష్ట్రతో ఉన్న సాంకేతిక, భౌగోళిక సమస్యలను పరిష్కరించుకుంటూ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యాచరణ వేగవంతం చేస్తున్నారు. ఇందులో భాగంగా తాజాగా ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన సీఎం.. మహారాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని స్పష్టం చేశారు. బ్యారేజ్ నిర్మాణం వల్ల మహారాష్ట్ర పరిధిలో మిగతా 2లో..

వరంగల్ ఎమ్మెల్సీ టికెట్‌పై సస్పెన్స్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:



వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ఆసక్తి కరమైన పరిణామాలకు వేదికగా మారుతున్నాయి. ఎన్నికల షెడ్యూల్‌కు ముందే ప్రధాన రాజకీయ పార్టీల మధ్య అభ్యర్థుల ఎంపిక, సామాజిక సమీకరణాలు, గెలుపు వ్యూహాలపై కసరత్తు మొదలైంది. అధికార కాంగ్రెస్ ఈ విషయంలో ఒక అడుగు ముందుకేసి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని తమ అభ్యర్థిగా ప్రకటించింది. మూడు ఉమ్మడి జిల్లాల్లో పట్టభద్రుల ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రచారానికి కూడా సిద్ధమవుతోంది. అయితే ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్‌ఎస్‌లో మాత్రం అభ్యర్థి ఎంపిక వ్యవహారం అంత సులభంగా కనిపించడం లేదు. గత ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చవిచూసిన ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మరో అవకాశం ఇవ్వాలా? లేక ఈసారి బీసీ సామాజిక వర్గానికి ప్రాధాన్యతనిస్తూ కొత్త అభ్యర్థిని రంగంలోకి దించాలా? అనే అంశం పార్టీ నాయకత్వంలో చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల సమయం దగ్గరపడుతున్న కొద్దీ ఈ నిర్ణయం బీఆర్‌ఎస్ రాజకీయ భవిష్యత్తుకు కూడా కీలకంగా మారే పరిస్థితి కనిపిస్తోంది. గత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అప్పటి టీఆర్‌ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన ఏనుగుల రాకేశ్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న చేతిలో స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. అయినప్పటికీ ఆ ఎన్నికల్లో ఆయన సాధించిన ఓట్ల సంఖ్య, క్షేత్రస్థాయిలో పరిచయాలు, యువతలో ఉన్న గుర్తింపు వంటి అంశాలు ఇప్పుడు మరోసారి ఆయన పేరును తెరపైకి తీసుకొస్తున్నాయి. ముఖ్యంగా బీఆర్‌ఎస్ యువజన విభాగానికి చెందిన కొందరు నాయకులు రాకేశ్‌రెడ్డికే రెండోసారి అవకాశం ఇవ్వాలని పట్టుబడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. గత ఎన్నికల్లో ఎదురైన లోపాలను సరిదిద్దుకుని, ఈసారి ముందస్తు ప్రచారం, ఓటర్లతో నిరంతర సంబంధాలు, పకడ్బందీ ఎన్నికల నిర్వహణతో విజయం సాధించవచ్చని వారు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఓసారి పోటీ చేసిన అభ్యర్థికి మరో అవకాశం ఇవ్వడం వల్ల ఎన్నికల ప్రచారంలో సమయం ఆదా కావడంతో పాటు పట్టభద్రుల నియోజకవర్గంలో ఇప్పటికే ఏర్పడిన పరిచయాలను ఉపయోగించుకోవచ్చనే వాదన కూడా వినిపిస్తోంది. అయితే గత ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థినే మళ్లీ ఎంపిక చేయడం ఎంతవరకు ప్రయోజనకరమనే అంశంపై పార్టీలో మరో వర్గం భిన్నమైన అభిప్రాయంతో ఉన్నట్లు సమాచారం. మరోవైపు ఈసారి బీఆర్‌ఎస్‌లో బీసీ సామాజిక సమీకరణాలు కూడా కీలకంగా మారుతున్నాయి. వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాల్లో పట్టభద్రుల ఓటర్లను ఆకర్షించాలంటే సామాజిక వర్గాల ప్రాతినిధ్యాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలనే అభిప్రాయం కొందరు నాయకుల్లో బలంగా కనిపిస్తోంది. ఈ క్రమంలోనే బీసీ వర్గానికి చెందిన సుందర్‌రాజ్ పేరు ప్రధానంగా చర్చకు వస్తోంది. మాస్టర్ డిగ్రీ కాలేజీ అధినేతగా గుర్తింపు పొందిన ఆయన గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో కూడా చైర్మన్‌గా కూడా పనిచేశారు. విద్యా రంగంతో ఉన్న అనుబంధం, స్థానికంగా ఉన్న పరిచయాలు, బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడం ఆయనకు అనుకూల అంశాలుగా ప్రచారం జరుగుతోంది. బీసీ అభ్యర్థిని ఎంపిక చేస్తే సామాజిక సమీకరణాలతో పాటు పట్టభద్రుల ఓటర్లలో కొత్త ఉత్సాహం తీసుకురావచ్చని కొందరు నేతలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే కేవలం సామాజిక వర్గం ఆధారంగా అభ్యర్థిని ఎంపిక చేయడం కంటే, పట్టభద్రుల సమస్యలపై అవగాహన, విద్యావంతులతో సంబంధాలు, ఎన్నికల నిర్వహణ సామర్థ్యం వంటి అంశాలను కూడా పరిశీలించాల్సి ఉంటుంది. అందుకే రాకేశ్‌రెడ్డి అనుభవానికి ప్రాధాన్యత ఇవ్వాలనే వర్గం, సుందర్‌రాజ్ వంటి బీసీ నాయకుడికి అవకాశం కల్పించాలనే వర్గం మధ్య అంతర్గత చర్చలు ఆసక్తికరంగా మారాయి. ఇదే సమయంలో బీజేపీ నుంచి వినిపిస్తున్న రాజకీయ సంకేతాలు బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎంపికను మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. గతంలో బీజేపీలో ఉన్న రాకేశ్‌రెడ్డి ఆ తర్వాత బీఆర్‌ఎస్‌లో చేరారు. ఇప్పుడు ఆయనను తిరిగి తమ పార్టీలోకి తీసుకురావడానికి బీజేపీ నాయకులు ప్రయత్నిస్తున్నారనే ప్రచారం రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీస్తోంది. ఈ క్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావుతో రాకేశ్‌రెడ్డి భేటీ అయినట్లు కూడా వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈ పరిణామాలపై అధికారిక స్పష్టత లేకపోయినప్పటికీ, బీజేపీ నాయకత్వం ఆయనను తమ అభ్యర్థిగా బరిలోకి దించాలనే ఆలోచనలో ఉందనే ఊహాగానాలు వస్తున్నాయి. అదే జరిగితే బీఆర్‌ఎస్‌కు కొత్త రాజకీయ సవాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఎందుకంటే ఇప్పటికే గత ఎన్నికల్లో పోటీ చేసిన వ్యక్తి మరో పార్టీ తరఫున బరిలోకి దిగితే, ఆయనకు ఉన్న వ్యక్తిగత పరిచయాలు, ఓటర్ల మద్దతు ఏ మేరకు ప్రభావం చూపుతాయనేది కీలకంగా మారుతుంది. అంతేకాకుండా రాకేశ్‌రెడ్డి పార్టీ మారితే బీఆర్‌ఎస్‌లో అభ్యర్థి ఎంపిక కోసం జరుగుతున్న కసరత్తు పూర్తిగా కొత్త మలుపు తిరిగే అవకాశం ఉంటుంది. మరోవైపు బీజేపీ కూడా తమ అభ్యర్థిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోకపోవడంతో ఈ వ్యవహారం రాబోయే రోజుల్లో మరింత ఉత్కంఠను పెంచుతోంది. మొత్తంగా చూస్తే ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కేవలం ఒక స్థానాన్ని గెలుచుకునే పోటీగా కాకుండా, తెలంగాణలో ప్రధాన పార్టీల బలాబలాలను పరీక్షించే రాజకీయ వేదికగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ ముందుగానే అభ్యర్థిని ప్రకటించడం ద్వారా ప్రచారానికి అదనపు సమయం సంపాదించుకుంది. రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని మూడు ఉమ్మడి జిల్లాల్లో ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ కేడర్‌ను ఎన్నికలకు సిద్ధం చేయాలనే వ్యూహంతో ముందుకు సాగుతోంది. మరోవైపు బీఆర్‌ఎస్ మాత్రం అభ్యర్థి ఎంపికలో ఆలస్యం చేస్తే ప్రచార పరంగా వెనుకబడే ప్రమాదం ఉంది. పట్టభద్రుల నియోజకవర్గాల్లో సాధారణ ఎన్నికల తరహా కుల, పార్టీ సమీకరణాలే కాకుండా నిరుద్యోగ సమస్యలు, ఉద్యోగుల హక్కులు, విద్యావంతుల సమస్యలు, ప్రభుత్వ విధానాలపై ఉన్న అభిప్రాయాలు కూడా ఓటింగ్‌ను ప్రభావితం చేస్తాయి. అందువల్ల అభ్యర్థి ఎంపికతో పాటు బలమైన ఎన్నికల అజెండా రూపొందించడం అన్ని పార్టీలకు అవసరం. కాంగ్రెస్ ముందస్తు ప్రకటనతో ఆధిక్యం సాధించే ప్రయత్నం చేస్తుండగా, బీఆర్‌ఎస్‌కు రాకేశ్‌రెడ్డి, బీసీ సమీకరణాల మధ్య సమతుల్యత సాధించడం ప్రధాన సవాలుగా మారింది. ఇక బీజేపీ రాకేశ్‌రెడ్డిని తిరిగి తనవైపు తీసుకురావడంలో సఫలమైతే ఈ పోటీకి మరో రాజకీయ కోణం చేరుతుంది. మొత్తానికి అభ్యర్థుల ప్రకటనలు, పార్టీ మార్పుల ప్రచారం, సామాజిక సమీకరణాలు కలిసి వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికరమైన పోరుగా మార్చబోతున్నాయి.



పొత్తా.. పోటీనా..?

మొదటిపేజీ తరువాయి

అంశాన్ని పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాల్సిన అకౌంట్స్, ఆపరేషన్ విభాగాలు తమ బాధ్యతను ఎంతవరకు నిర్వర్తిస్తున్నాయనే అంశం ఇప్పుడు కీలకంగా మారింది. బిల్లులు చెల్లించకపోయినా సరఫరా కొనసాగడం వల్ల బకాయిలు నిరంతరం పెరుగుతున్నాయి. ఇక్కడ మరో ముఖ్యమైన అంశం తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల ఆర్థిక పరిస్థితి. ఇప్పటికే డిస్కంలు నష్టాల్లో ఉన్నాయని, విద్యుత్ రంగాన్ని ఆర్థికంగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం చెబుతున్నది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్వయంగా ఇంధన శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. విద్యుత్ పొదుపుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పలుమార్లు సూచనలు చేస్తున్నారు. అయినప్పటికీ సచివాలయంలో విద్యుత్ వినియోగం, బిల్లుల చెల్లింపు విషయంలో నిర్లక్ష్యం కొనసాగుతున్నట్లు ఈ వివరాలు సూచిస్తున్నాయి. సాయంత్రం వేళల్లో భవనానికి అలంకరణగా ఏర్పాటు చేసిన లైట్లు వెలుగుతుండటం, ఏసీలు, ఇతర విద్యుత్ పరికరాల వినియోగం కొనసాగడం ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ పొదుపు చర్యల అమలుపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఒకవైపు సామాన్య వినియోగదారుల నుంచి బిల్లులు కచ్చితంగా వసూలు చేస్తూ, మరోవైపు ప్రభుత్వ కార్యాలయాల బకాయిలపై ఉదాసీనంగా వ్యవహరించడం సమానత్వ సూత్రానికి విరుద్ధంగా కనిపిస్తున్నది. మొత్తంగా తెలంగాణ సచివాలయం విద్యుత్ బకాయిల వ్యవహారం కేవలం పాతిక కోట్ల రూపాయల చెల్లింపులకు సంబంధించిన సమస్య మాత్రమే కాదు. ఇది ప్రభుత్వ శాఖల ఆర్థిక క్రమశిక్షణ, అధికారుల బాధ్యత, ప్రజాధనం వినియోగం, విద్యుత్ పంపిణీ సంస్థల జవాబుదారీతనానికి సంబంధించిన కీలక అంశం. ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణకు ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నప్పుడు విద్యుత్ బిల్లుల చెల్లింపులు ఎందుకు నిరంతరం పెండింగ్‌లో ఉంటున్నాయనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. సామాన్యుడి ఇంటికి బిల్లు రాకపోతే కనెక్షన్ కట్ చేసే నిబంధన.. ప్రభుత్వ కార్యాలయాల విషయంలోనూ సమానంగా అమలవుతుందా అనే చర్చ మొదలైంది. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా పర్యవేక్షణ వ్యవస్థను పటిష్టం చేయాల్సిన అవసరం కనిపిస్తున్నది. ప్రభుత్వ కార్యాలయాలే విద్యుత్ బిల్లుల చెల్లింపులో ఆదర్శంగా నిలవకపోతే ప్రజలకు ఆర్థిక క్రమశిక్షణ గురించి చెప్పే మాటలకు విశ్వసనీయత ఎలా వస్తుందనే అంశం ఇప్పుడు తెలంగాణలో చర్చనీయాంశంగా మారింది.

తుమ్మిడిహట్టిపై రేవంత్ ఫోకస్



మొదటిపేజీ తరువాయి

ముంపునకు గురయ్యే భూములకు సంబంధించిన పూర్తి వివరాలను సిద్ధం చేయాలని, గతంలో కుదిరిన ఒప్పందాలు, సాంకేతిక నివేదికలు, ఇతర కీలక పత్రాలను పొరుగు రాష్ట్ర అధికారులకు అందించాలని ఆదేశించారు. కేవలం చర్చలకే పరిమితం కాకుండా, మహారాష్ట్రకు అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తూ ముందుకు వెళ్లాలన్నది ప్రభుత్వ వ్యూహంగా కనిపిస్తోంది. ఈ సమీక్షలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇరిగేషన్ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, కార్యదర్శి శ్రీధర్, ఈఎన్‌సీ రమేష్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో ప్రధానంగా చర్చకు వస్తున్న అంశం ముంపు పరిహారం. బ్యారేజ్ నిర్మాణం వల్ల మహారాష్ట్రలోని వ్యవసాయ భూములు ప్రభావితమైతే తగిన పరిహారం చెల్లించడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంతేకాదు, పరిహారానికి అవసరమైన నిధులను రెండు రాష్ట్రాల ఉమ్మడి ఖాతాలో జమ చేసేందుకు కూడా ప్రభుత్వం అంగీకారం తెలిపింది. భూముల ముంపు విస్తీర్ణంపై మహారాష్ట్ర ప్రభుత్వం స్వతంత్రంగా సర్వే నిర్వహించుకున్నా తమకు ఎలాంటి అభ్యంతరం లేదని సీఎం వెల్లడించారు. ఈ నిర్ణయానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. ఎందుకంటే అంతర్రాష్ట్ర ప్రాజెక్టుల్లో నీటి వినియోగంతో పాటు ముంపు భూములు, రైతులకు పరిహారం, పర్యావరణ అనుమతులు కీలకమైన అంశాలుగా ఉంటాయి. ఒక రాష్ట్రం అంచనాలను మరో రాష్ట్రం అంగీకరించకపోతే ప్రాజెక్టు ముందుకు సాగడం కష్టమవుతుంది. అందుకే ముంపు విషయంలో పారదర్శకమైన అంచనాలు, పరిహారంపై స్పష్టమైన హామీ ద్వారా మహారాష్ట్ర అభ్యంతరాలను పరిష్కరించేందుకు తెలంగాణ ప్రయత్నిస్తోంది. ఇక తుమ్మిడిహట్టి బ్యారేజ్ ఎత్తు విషయంలోనే అసలు ప్రతిష్టంభన నెలకొంది. గతంలో 2016లో కుదిరిన ఒప్పందం ప్రకారం బ్యారేజ్ పూర్తి స్థాయి నీటిమట్టం 148 మీటర్లుగా నిర్ణయించారు. అయితే ఈ ఎత్తుతో ఆశించిన స్థాయిలో నీటిని తరలించడం సాధ్యం కాదని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. అందుకే 152 మీటర్ల ఎత్తులో బ్యారేజ్ నిర్మించాలనే ప్రతిపాదనను ముందుకు తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో గత నెల 26న ముంబయిలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌తో రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ భేటీలో ప్రాజెక్టు అవసరాలు, నీటి లభ్యత, ముంపు ప్రభావం, నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక అంశాలను వివరించారు. తెలంగాణ ప్రతిపాదనను పరిశీలించేందుకు ఫడణవీస్ సానుకూలంగా స్పందించినప్పటికీ, తుది నిర్ణయానికి ముందు సాంకేతిక, పర్యావరణ, పరిపాలనా అంశాలను పరిశీలించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఇందుకోసం ఇరు రాష్ట్రాల నీటిపారుదల శాఖల ఉన్నతాధికారులతో సంయుక్త కమిటీ ఏర్పాటు చేసి, బ్యారేజ్ ఎత్తు, నీటి లభ్యత, ముంపు విస్తీర్ణం, రైతులకు కలిగే నష్టంపై అధ్యయనం చేయాలని నిర్ణయించారు. అంటే 152 మీటర్ల ప్రతిపాదనకు ఇంకా తుది ఆమోదం లభించలేదన్నది గమనించాల్సిన విషయం. తుమ్మిడిహట్టి బ్యారేజ్ ప్రాధాన్యతను కేవలం ఒక నిర్మాణంగా మాత్రమే చూడలేం. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని వెనుకబడిన ప్రాంతాలకు సాగునీరు అందించడం, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల వ్యవసాయ అవసరాలను తీర్చడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యాల్లో ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో నీటిపారుదల సౌకర్యాలు మెరుగుపడితే వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాలకు ప్రయోజనం కలిగే అవకాశం ఉంటుంది. మరోవైపు బ్యారేజ్ ఎత్తు పెరిగితే నీటి నిల్వ, తరలింపు సామర్థ్యం పెరుగుతుందని తెలంగాణ ప్రభుత్వం అంచనా వేస్తోంది. ముఖ్యంగా ఎల్లంపల్లి వరకు నీటిని తరలించే విధానంలో గురుత్వాకర్షణ శక్తిని వినియోగించుకోవడం ద్వారా పంపింగ్‌పై ఆధారపడటాన్ని, విద్యుత్ ఖర్చులను తగ్గించే అవకాశం ఉందని ఇంజినీర్లు వివరిస్తున్నారు. అయితే ఈ ప్రయోజనాలను సాధించాలంటే నీటి లభ్యత, బ్యారేజ్ ఎత్తు, ముంపు ప్రభావం వంటి అంశాలపై శాస్త్రీయమైన అధ్యయనం అవసరం. ప్రాజెక్టు వల్ల తెలంగాణకు కలిగే ప్రయోజనాలతో పాటు మహారాష్ట్ర రైతులు, స్థానిక ప్రజల ప్రయోజనాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. రెండు రాష్ట్రాల మధ్య పరస్పర అంగీకారం ఏర్పడటమే ఈ ప్రాజెక్టు పురోగతికి కీలకం కానుంది. మొత్తంగా చూస్తే, తుమ్మిడిహట్టి బ్యారేజ్ విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు చర్చలు, సాంకేతిక నివేదికలు, ముంపు అంచనాలు, పరిహార హామీలతో ముందుకు వెళ్తోంది. ముఖ్యమంత్రి తాజాగా అధికారులకు ఇచ్చిన ఆదేశాలు కూడా ఈ ప్రక్రియను నిరంతరం కొనసాగించాలనే ఉద్దేశాన్ని స్పష్టం చేస్తున్నాయి. అయితే మహారాష్ట్ర స్వతంత్రంగా నిర్వహించే సర్వేలో ఎలాంటి వివరాలు వెల్లడవుతాయి? 152 మీటర్ల ఎత్తుతో నిర్మాణానికి అవసరమైన అనుమతులు లభిస్తాయా? ముంపు భూములకు పరిహారం, ఇతర సాంకేతిక సమస్యలపై రెండు రాష్ట్రాలు ఏకాభిప్రాయానికి వస్తాయా? అన్న అంశాలు కీలకంగా మారాయి. గతంలో ఒప్పందాలు జరిగినప్పటికీ ప్రాజెక్టు ఆశించిన స్థాయిలో ముందుకు సాగలేదు. ఇప్పుడు రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల స్థాయిలో చర్చలు జరగడం, సంయుక్త కమిటీ ఏర్పాటు ప్రతిపాదన రావడం తదుపరి కార్యాచరణకు మార్గం చూపుతున్నాయి. అయితే చర్చల్లో సానుకూలత కనిపించడం ఒక ముందడుగు మాత్రమే. తుది అనుమతులు, నిధులు, భూసేకరణ, నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు ప్రాజెక్టు కార్యరూపం దాల్చినట్లు చెప్పలేం. ఉత్తర తెలంగాణ సాగునీటి అవసరాలకు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఈ ప్రాజెక్టు భవిష్యత్తు ఇప్పుడు తెలంగాణ, మహారాష్ట్ర ప్రభుత్వాల మధ్య జరిగే తదుపరి చర్చలు, సాంకేతిక నిర్ణయాలపైనే ఆధారపడి ఉంది.

4 డిమాండ్లపై ఏం చేద్దాం?

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలు మరోసారి చర్చనీయాంశంగా మారుతున్నాయి. రెండు పెండింగ్ డీఏల విషయంలో కొంత పురోగతి కనిపించినప్పటికీ, ఉద్యోగ సంఘాలు మాత్రం మిగిలిన కీలక డిమాండ్లపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన నిర్ణయాలు రావాలని కోరుతున్నాయి. ముఖ్యంగా పీఆర్సీ నివేదిక ఆలస్యం కావడం ఉద్యోగుల్లో అసంతృప్తికి ప్రధాన కారణంగా మారింది. గతంలో చీఫ్ సెక్రటరీ ఇచ్చిన హామీ ప్రకారం నిర్దిష్ట గడువులోగా పీఆర్సీ నివేదికను తెప్పించుకుంటామని చెప్పడంతో పాటు, పీఆర్సీ చైర్మన్‌కు లేఖ కూడా రాశారు. అయినప్పటికీ నెలలు గడుస్తున్నా నివేదిక ప్రభుత్వానికి చేరకపోవడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పీఆర్సీ నివేదిక వచ్చిన తర్వాతే వేతన సవరణలు, ఇతర ఆర్థిక ప్రయోజనాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉండటంతో ఈ అంశాన్ని ఇకపై వాయిదా వేయకుండా పరిష్కరించాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల జేఏసీ తమ తదుపరి కార్యాచరణకు సిద్ధమవుతోంది. కేవలం డీఏలతోనే ఉద్యోగుల సమస్యలు పరిష్కారమైనట్లు భావించలేమని, మిగిలిన హామీలపై కూడా ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం సంఘాల్లో వ్యక్తమవుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో నవంబర్ 6న తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ భవన్‌లో ఉద్యోగుల జేఏసీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించనున్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అన్ని జిల్లాల అధ్యక్షులు, కన్వీనర్లు, జేఏసీలో భాగస్వాములుగా ఉన్న వివిధ ఉద్యోగ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు ఈ సమావేశానికి హాజరుకావాలని జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు సర్క్యులర్ జారీ చేశారు. ఈ సమావేశంలో పీఆర్సీ నివేదిక ఆలస్యంపై ప్రధానంగా చర్చించడంతో పాటు, ప్రభుత్వం నుంచి స్పష్టమైన గడువు తీసుకోవడం, అవసరమైతే తదుపరి కార్యాచరణ ప్రకటించడం వంటి అంశాలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ముఖ్యంగా ఉద్యోగ సంఘాలు గతంలో పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన సమస్యలకు పరిష్కారం లభించకపోవడంతో ఈసారి అన్ని సంఘాలను ఒకే వేదికపైకి తీసుకొచ్చి ఉమ్మడి నిర్ణయం తీసుకోవాలని జేఏసీ భావిస్తోంది. ఇప్పటికే కొన్ని సంఘాలు తమ డిమాండ్లను జేఏసీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లాయి. వాటన్నింటినీ సమగ్రంగా పరిశీలించి సమావేశానికి ముసాయిదా ఎజెండా సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అవసరమైతే ప్రస్తుతం ఉన్న డిమాండ్లకు అదనంగా మరికొన్ని అంశాలను కూడా చేర్చే అవకాశముంది. దీంతో నవంబర్ 6న జరిగే సమావేశం ఉద్యోగ సంఘాల తదుపరి పోరాట కార్యాచరణకు సంబంధించి కీలకంగా మారుతోంది. ఉద్యోగుల ప్రధాన డిమాండ్లలో పీఆర్సీతో పాటు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు అంశం కూడా కీలకంగా ఉంది. ప్రస్తుతం అమలవుతున్న సీపీఎస్ స్థానంలో పాత పెన్షన్ విధానమైన ఓపీఎస్‌ను తిరిగి అమలు చేయాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. పదవీ విరమణ తర్వాత ఉద్యోగులకు ఆర్థిక భద్రత కల్పించాలంటే ఓపీఎస్ అమలు అవసరమని సీపీఎస్ పరిధిలో ఉన్న ఉద్యోగులు వాదిస్తున్నారు. ఈ అంశం చాలాకాలంగా ఉద్యోగ సంఘాల డిమాండ్లలో ప్రధానంగా కొనసాగుతోంది. మరోవైపు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సంబంధించి ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ అమలుపైనా తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రతి నెలా ఉద్యోగులు, ఉపాధ్యాయుల, పెన్షనర్ల మూల వేతనం నుంచి 1.5 శాతం చొప్పున ఆరోగ్య పథకం కోసం ప్రభుత్వం మినహాయిస్తున్నప్పటికీ, అవసరమైన సమయంలో వైద్య సేవలు పొందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఉద్యోగ సంఘాలు చెబుతున్నాయి. ఆసుపత్రుల్లో చికిత్స, ఆరోగ్య పథకం కింద అనుమతులు, బిల్లుల పరిష్కారం వంటి అంశాలపై తరచూ ఫిర్యాదులు వస్తున్నాయని పేర్కొంటున్నాయి. ఉద్యోగుల జీతాల నుంచి డబ్బులు కట్ చేస్తున్నప్పుడు దానికి అనుగుణంగా నాణ్యమైన వైద్య సేవలు కూడా అందుబాటులో ఉండాలని సంఘాలు కోరుతున్నాయి. అందుకే హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా ఈ పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయాలని జేఏసీ సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నారు. ఇక ఉద్యోగుల జేఏసీ ముందుకు తీసుకొస్తున్న మరో ముఖ్యమైన డిమాండ్ వారానికి ఐదు పని దినాల విధానం. ప్రస్తుతం రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితులు, వాతావరణ మార్పుల ప్రభావం, నీటి కొరత వంటి అంశాలు చర్చకు వస్తున్న నేపథ్యంలో ఉద్యోగులకు వారానికి ఐదు పని దినాలు అమలు చేయాలని జేఏసీ కోరుతోంది. ఈ విషయంపై ఇప్పటికే చీఫ్ సెక్రటరీకి వినతిపత్రం కూడా సమర్పించింది. అయితే ఐదు రోజుల పని విధానం అమలైతే ప్రభుత్వ కార్యాలయాల పనితీరు, ప్రజలకు అందించే సేవలు, ఉద్యోగుల పని గంటలు వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఉద్యోగ సంఘాలు మాత్రం పని దినాలను క్రమబద్ధీకరించడం ద్వారా ఉద్యోగులకు కొంత వెసులుబాటు కల్పించవచ్చని భావిస్తున్నాయి. ఈ డిమాండ్‌తో పాటు పీఆర్సీ, ఓపీఎస్, హెల్త్ స్కీమ్ అంశాలన్నీ కలిపి ఉద్యోగుల అసంతృప్తికి ప్రధాన కారణాలుగా మారుతున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వం ప్రతి అంశంపై హామీలు ఇవ్వడం మాత్రమే కాకుండా, వాటి అమలుకు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని సంఘాలు కోరుతున్నాయి. నవంబర్ 6 సమావేశంలో ఈ నాలుగు ప్రధాన డిమాండ్లపై చర్చించి, వాటిని ఏ విధంగా ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లాలనే దానిపై నిర్ణయం తీసుకోనున్నారు. మొత్తంగా తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఇప్పుడు ప్రభుత్వంతో మరో విడత చర్చలకు సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది. రెండు పెండింగ్ డీఏల అంశంలో కొంత పురోగతి వచ్చినప్పటికీ, పీఆర్సీ నివేదిక, ఓపీఎస్ అమలు, ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్, ఐదు రోజుల పని విధానం వంటి అంశాలు ఇంకా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నాయి. మరోవైపు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తున్న రాజకీయ వాతావరణంలో ఉద్యోగ సంఘాల డిమాండ్లు కూడా ప్రాధాన్యత సంతరించుకుంటున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎన్నికల్లో ప్రభావం చూపగల వర్గాలు కావడంతో వారి సమస్యలపై రాజకీయ పార్టీలు, ప్రభుత్వం దృష్టి సారించడం సహజం. ఈ నేపథ్యంలో తమ డిమాండ్లను పరిష్కరించుకునేందుకు ఇదే సరైన సమయమని కొన్ని ఉద్యోగ సంఘాలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ సమావేశంలోనే ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తారా? లేక ముందుగా ప్రభుత్వానికి మరోసారి గడువు విధించి చర్చల ద్వారా పరిష్కారం కోసం ప్రయత్నిస్తారా? అనేది జేఏసీ తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. ఉద్యోగుల సమస్యలకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన హామీలు కార్యరూపం దాల్చడం, పీఆర్సీ నివేదికపై స్పష్టత రావడం, ఆరోగ్య పథకం మెరుగుపడటం వంటి అంశాలే ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. నవంబర్ 6న జరిగే విస్తృత స్థాయి సమావేశం తెలంగాణ ఉద్యోగ సంఘాల తదుపరి కార్యాచరణకు దిశానిర్దేశం చేసే కీలక వేదికగా నిలవనుంది.

మియాపూర్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

- స్వీపర్ గుర్తించి పోలీసులకు సమాచారం
- గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలింపు

సైబరాబాద్ - విశాల భారతి

మియాపూర్ చౌరస్తా సమీపంలోని ఆర్‌బీఆర్ కాంప్లెక్స్ వద్ద మసీదు సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం..జీహెచ్‌ఎంసీ మియాపూర్ సర్కిల్‌లో స్వీపర్‌గా పనిచేస్తున్న ఉబిది భవాని నవంబర్ 1న ఉదయం సుమారు 5 గంటల సమయంలో మియాపూర్ చౌరస్తా సమీపంలోని ఆర్‌బీఆర్ కాంప్లెక్స్ వద్ద మసీదు సమీపంలో రోడ్డు శుభ్రం చేస్తున్నారు. ఈ క్రమంలో సుమారు 40 నుంచి 45 సంవత్సరాల వయస్సు కలిగిన గుర్తుతెలియని వ్యక్తి నేలపై పడి ఉండటాన్ని ఆమె గమనించారు. అతని వద్దకు వెళ్లి పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు.వెంటనే 112 నంబర్‌కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న మియాపూర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి ఆచూకీ, వివరాల కోసం పరిసర ప్రాంతాల్లో విచారణ చేపట్టినప్పటికీ ఎలాంటి సమాచారం లభించలేదు. దీంతో మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.మృతుడి వివరాలు తెలిసిన వారు మియాపూర్ పోలీసులను సంప్రదించాలని పోలీసులు కోరారు.

సమాచారం కోసం:
మియాపూర్ పీఎస్ ఎస్‌హెచ్‌ఓ: 8712663170
మియాపూర్ పీఎస్: 8712663179
కె. సంగయ్య, ఏఎస్ఐ, ఐఓ: 8712567170



కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో జేసీపీ తనిఖీ

- మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు
- లైసెన్స్ లేకుండా డ్రైవింగ్‌పై నిఘా

సైబరాబాద్ - విశాల భారతి



సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్ మంగళవారం కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ, రికార్డుల పరిరక్షణ, అధికారుల పనితీరు, ట్రాఫిక్ విధుల అమలు, సిబ్బంది పనితీరును సమగ్రంగా పరిశీలించారు.మైనర్లకు వాహనాలు అప్పగించే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే వారిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విధుల నిర్వహణలో సిబ్బంది క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అనంతరం ట్రాఫిక్ నియంత్రణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. రహదారులపై వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను అరికడుతూ వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ట్రాఫిక్ నిర్వహణ మరింత మెరుగుపడేలా అధికారులు,సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని జేసీపీ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీపీ ట్రాఫిక్2 శేషాద్రి రెడ్డి, ఐపీఎస్, ఏడీసీపీ ట్రాఫిక్2 వీరన్న, కూకట్‌పల్లి ట్రాఫిక్ ఏసీపీ గిరిప్రసాద్, కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ తిమ్మప్పతో పాటు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రమాద రహిత దీపావళి మన లక్ష్యం

- మీ భద్రతే మా బాధ్యత సురక్షితంగా దీపావళి జరుపుకోండి
- స్టేషన్ ఫైర్ ఆఫీసర్ జి శ్రీనివాస్
- దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా వినియోగంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

భద్రాచలం, విశాలభారతి:

రాబోయే దీపావళి పండుగను పురస్కరించుకొని, బాణసంచా కాల్చే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు మరియు భద్రతా నియమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు శ్రీ చైతన్య హైస్కూల్ మరియు కృష్ణవేణి తెలంగాణ మైనారిటీ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఓ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ జి శ్రీనివాస్ మరియు సిబ్బంది రాంబాబు పఠాన్ నవీన్ పాల్గొని, విద్యార్థులకు దీపావళి సమయంలో బాణసంచా కాల్చేటప్పుడు పాటించాల్సిన పలు ముఖ్యమైన సూచనలు చేశారు.తీసుకోవాల్సిన జాగ్రత్తలు (DO's): బాణసంచా కాల్చేటప్పుడు పెద్దల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలి. బాణసంచాను బహిరంగ ప్రదేశాల్లో మాత్రమే కాల్చాలి కాటన్ దుస్తులు ధరించాలి. నీళ్లు, ఇసుక మరియు ఫైర్ సేఫ్టీ పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలి. రాకెట్లను ఖాళీ ప్రదేశంలో సురక్షితంగా ప్రయోగించాలి. కాలిన బాణసంచా అవశేషాలను నీటిలో తడిపిన తర్వాతే పారవేయాలి. చేయకూడనివి చేతిలో పట్టుకొని బాణసంచా కాల్చకూడదు. బాణసంచాను జేబుల్లో పెట్టుకోకూడదు. వెలగని బాణసంచాను వెంటనే మళ్లీ వెలిగించే ప్రయత్నం చేయకూడదు. ఇళ్లలో, వాహనాల దగ్గర, పెట్రోల్ బంకుల సమీపంలో బాణసంచా కాల్చకూడదు. సింథటిక్ దుస్తులు ధరించి బాణసంచా కాల్చకూడదు. మద్యం సేవించి బాణసంచా కాల్చకూడదు. అని అనేక విషయాలను ఆయన వివరించారు. అనుకోని అగ్ని ప్రమాదాలు లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే 101 లేదా 112 నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు దీపావళి పండుగను ప్రమాదాలకు తావులేకుండా, సురక్షితంగా మరియు ఆనందంగా జరుపుకోవాలని ఫైర్ సిబ్బంది పిలుపునిచ్చారు.

మెప్మా అధికారిపై ఏసీబీ గురి

విశాలభారతి, స్టేట్ బ్యూరో:



తెలంగాణలో అవినీతికి పాల్పడుతున్న ప్రభుత్వ అధికారులపై ఏసీబీ తన దూకుడు పెంచుతోంది. ఇప్పటికే పలువురు ఉన్నతాధికారుల ఇళ్లలో సోదాలు నిర్వహించి కోట్ల రూపాయల అక్రమాస్తులను వెలుగులోకి తీసుకొచ్చిన అవినీతి నిరోధక శాఖ..తాజాగా మరో కీలక అధికారిపై కేసు నమోదు చేసింది. మెప్మా అదనపు డైరెక్టర్ నల్లగుంట్ల యాదగిరి రావు ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలు ఇప్పుడు ప్రభుత్వ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఆయన నివాసం, కార్యాలయంతో పాటు బంధువులు, బినామీలకు సంబంధించిన మొత్తం పది ప్రాంతాల్లో ఏకకాలంలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ సోదాల్లో బయటపడిన ఆస్తుల వివరాలు చూస్తే ఒక ప్రభుత్వ అధికారి సంపాదన, ఆయన పేరుతో ఉన్న ఆస్తుల మధ్య వ్యత్యాసంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగంలో ఉంటూ ఇంత భారీ మొత్తంలో ఆస్తులు ఎలా సమకూర్చుకున్నారనే కోణంలో ఏసీబీ అధికారులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఇది కేవలం ఒక అధికారి వ్యవహారంగా కాకుండా ప్రభుత్వ వ్యవస్థలో అవినీతి ఏ స్థాయిలో వేళ్లూనుకుపోయిందనే అంశాన్ని మరోసారి తెరపైకి తెచ్చింది. యాదగిరి రావుకు సంబంధించిన ఆస్తుల వివరాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తుండటంతో ఈ కేసు మరింత ఆసక్తికరంగా మారింది. హైదరాబాద్, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో మొత్తం 12 ఓపెన్ ప్లాట్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఉప్పల్‌లో సుమారు రెండు కోట్ల రూపాయల విలువైన జీ ప్లస్ త్రీ భవనం, రెండు ఫ్లాట్లు, ఒక వాణిజ్య సముదాయం, సూర్యాపేటలో మరో ఇల్లు ఉన్నట్లు గుర్తించి వాటికి సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఇక బంగారం, వెండి విషయానికి వస్తే సుమారు 1.7 కిలోల బంగారు ఆభరణాలు, మూడు కిలోల వెండిని గుర్తించారు. వీటితో పాటు టయోటా ఫార్చ్యూనర్ సహా రెండు కార్లు, మూడు ద్విచక్ర వాహనాలు, బ్యాంకు ఖాతాల్లో రూ.32.30 లక్షల నగదు, విలువైన గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువులను సీజ్ చేశారు. ఇప్పటివరకు గుర్తించిన ఆస్తుల ప్రభుత్వ విలువ సుమారు రూ.4.75 కోట్లుగా అధికారులు అంచనా వేశారు. అయితే బహిరంగ మార్కెట్‌లో వీటి విలువ మరింత ఎక్కువగా ఉండే అవకాశముందని ఏసీబీ వెల్లడించింది. మరోవైపు యాదగిరి రావు కుమారుడి పెట్టుబడులకు సంబంధించిన రబ్బరు ఫ్యాక్టరీ, ట్రాన్స్‌మిషన్ ఇండస్ట్రీస్ వ్యవహారాలపైనా అధికారులు దృష్టి సారించారు. కుటుంబ సభ్యుల పేర్లపై ఉన్న పెట్టుబడులు, ఆస్తుల వెనుక ఉన్న ఆర్థిక లావాదేవీలను పరిశీలించడం ఈ దర్యాప్తులో కీలకంగా మారనుంది. ఈ కేసులో మరో ముఖ్యమైన అంశం బినామీ ఆస్తుల వ్యవహారం. ప్రభుత్వ ఉద్యోగుల అక్రమ సంపాదనను గుర్తించేందుకు ఏసీబీ కేవలం వారి వ్యక్తిగత ఆస్తులకే పరిమితం కాకుండా బంధువులు, సన్నిహితుల పేర్లపై ఉన్న ఆస్తులను కూడా పరిశీలిస్తోంది. ఎందుకంటే ఆదాయానికి మించిన సంపదను నేరుగా తమ పేర్లపై కాకుండా ఇతరుల పేర్లతో పెట్టుబడులుగా మార్చే అవకాశం ఉంటుంది. యాదగిరి రావు కేసులో కూడా పది ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించడం, కుమారుడి పెట్టుబడులపై ప్రత్యేకంగా ఆరా తీయడం ఈ కోణంలో ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే ఇప్పటివరకు గుర్తించిన ఆస్తులన్నీ అక్రమంగా సంపాదించినవేనని తుది నిర్ధారణకు రావడానికి దర్యాప్తు, ఆదాయ వ్యయాల లెక్కలు, ఆస్తుల కొనుగోలు పత్రాల పరిశీలన పూర్తికావాల్సి ఉంటుంది. ఏసీబీ అధికారులు మాత్రం దర్యాప్తును కొనసాగిస్తూ, తదుపరి చర్యల్లో భాగంగా యాదగిరి రావును హైదరాబాద్‌లోని ప్రత్యేక ఏసీబీ న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించేందుకు సిద్ధమయ్యారు. ఈ వ్యవహారం ఒకవైపు కొనసాగుతుండగానే సంగారెడ్డి జిల్లాలో మరో ప్రభుత్వ ఉద్యోగి లంచం తీసుకుంటూ పట్టుబడటం రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ తనిఖీల తీవ్రతను స్పష్టం చేస్తోంది. సదాశివపేట మండల వ్యవసాయాధికారి రమేశ్ స్థానిక ఎరువుల వ్యాపారి నుంచి రూ.20 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మొదటగా రూ.30 వేలు డిమాండ్ చేయగా, అందులో భాగంగా గతంలోనే రూ.10 వేలు చెల్లించినట్లు సమాచారం. మిగిలిన రూ.20 వేలు తీసుకుంటున్న సమయంలో అధికారులు పక్కా సమాచారంతో దాడి చేసి పట్టుకున్నారు. ఒకవైపు కోట్ల రూపాయల ఆస్తులున్నాయనే ఆరోపణలతో ఉన్నతాధికారులపై కేసులు నమోదవుతుంటే, మరోవైపు చిన్న మొత్తాల కోసం కూడా కిందిస్థాయి అధికారులు లంచాలు తీసుకుంటూ పట్టుబడటం ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతి సమస్య ఎంత విస్తృతంగా ఉందో తెలియజేస్తోంది. ప్రజలకు సేవలు అందించాల్సిన బాధ్యత కలిగిన అధికారులు తమ అధికారాలను వ్యక్తిగత సంపాదనకు ఉపయోగించుకోవడం వ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని దెబ్బతీస్తుంది. ముఖ్యంగా రైతులు, చిన్న వ్యాపారులు, సామాన్య ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లినప్పుడు లంచం ఇవ్వాల్సిన పరిస్థితులు ఎదురుకావడం పాలనలో పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఇలాంటి ఘటనల్లో బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు అవినీతికి అవకాశం కల్పించే విధానపరమైన లోపాలను సరిదిద్దడం కూడా అంతే ముఖ్యం. అప్పుడే ఏసీబీ దాడుల ప్రభావం కేవలం వార్తలకే పరిమితం కాకుండా ప్రభుత్వ కార్యాలయాల్లో మార్పునకు దారితీస్తుంది. గత కొంతకాలంగా తెలంగాణలో ఏసీబీ చేపడుతున్న వరుస దాడులను పరిశీలిస్తే అవినీతి నిరోధక శాఖ ఉన్నతస్థాయి అధికారుల వ్యవహారాలపైనా ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు కనిపిస్తోంది. హెచ్‌ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ, డీఎస్పీ సంకిరెడ్డి భీమ్ రెడ్డి, టీజీ రెడ్కో డివిజనల్ ఇంజనీర్ ముత్యం వెంకటరమణ, హెచ్‌ఎండీఏ చీఫ్ ఇంజనీర్ బాచు రవీందర్, ఆర్ అండ్ బీ ఈఎన్‌సీ మోహన్ నాయక్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ ఎస్. నరహరి రావు, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, జలమండలి జనరల్ మేనేజర్ అనంత లక్ష్మీకుమార్ వంటి అధికారులపై గతంలో జరిగిన ఏసీబీ చర్యలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. వీరిలో పలువురి ఆస్తులపై జరిగిన తనిఖీల్లో భారీగా నగదు, బంగారం, స్థిరాస్తులకు సంబంధించిన వివరాలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పుడు మెప్మా అదనపు డైరెక్టర్ యాదగిరి రావు కేసు కూడా ఈ వరుసలో చేరింది. అయితే దాడులు చేయడం, ఆస్తులను గుర్తించడం మాత్రమే కాకుండా కేసులను వేగంగా దర్యాప్తు చేసి న్యాయస్థానాల్లో నేరాలు నిరూపించడం అత్యంత కీలకం. అక్రమంగా సంపాదించిన ఆస్తులను చట్టపరంగా స్వాధీనం చేసుకునే చర్యలు కూడా సమర్థంగా అమలు కావాలి. ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నత పదవి అనేది ప్రజలకు సేవ చేసే బాధ్యతకు ప్రతీకగా ఉండాలి తప్ప వ్యక్తిగత సంపద పెంచుకునే అవకాశంగా మారకూడదు. ఏసీబీ దూకుడు ఇలాగే కొనసాగితే అవినీతికి పాల్పడే అధికారుల్లో భయం పెరగడంతో పాటు ప్రభుత్వ వ్యవస్థలో జవాబుదారీతనం కూడా మెరుగుపడే అవకాశం ఉంది.

సచివాలయం కరెంటు కహానీ!

మొదటిపేజీ తరువాయి

తన విద్యుత్ బిల్లులను చెల్లించకుండా బకాయిలను పాతిక కోట్ల రూపాయలకు పైగా పెంచుకోవడం రాష్ట్ర ఆర్థిక నిర్వహణలోని నిర్లక్ష్యాన్ని స్పష్టంగా బయటపెడుతున్నది. ప్రజలకు క్రమశిక్షణ నేర్పాల్సిన ప్రభుత్వ కార్యాలయాలే విద్యుత్ బిల్లుల చెల్లింపులో నిర్లక్ష్యం వహిస్తుండటం విస్మయాన్ని కలిగిస్తున్నది. తెలంగాణ సచివాలయంలో విద్యుత్ వినియోగం ఏ స్థాయిలో ఉంటుందో సెప్టెంబర్ నెల బిల్లును పరిశీలిస్తే అర్థమవుతుంది. ఆ నెలలో మొత్తం 4 లక్షల 87 వేల 565 యూనిట్ల విద్యుత్ వినియోగమైంది. ఒక్కో యూనిట్‌కు సగటున 8 రూపాయల 80 పైసల చొప్పున లెక్కిస్తే విద్యుత్ ఛార్జీలు 42 లక్షల 90 వేల 572 రూపాయలుగా నమోదయ్యాయి. అయితే డిమాండ్ ఛార్జీలు, టీవోడీ ఛార్జీలు, ఎలక్ట్రిసిటీ డ్యూటీ, ఏసీడీ సర్‌చార్జి, లేట్ పేమెంట్ ఫీజు వంటి ఇతర ఛార్జీలు కలిపి మొత్తం సెప్టెంబర్ నెల బిల్లు 69 లక్షల 44 వేల 865 రూపాయలకు చేరింది. ఈ బిల్లు చెల్లించడానికి అక్టోబర్ 15 చివరి తేదీగా నిర్ణయించారు. పెనాల్టీతో కలిపి అక్టోబర్ 30లోపు చెల్లించాల్సి ఉంది. అయినప్పటికీ బిల్లు చెల్లింపు జరగకపోవడం, విద్యుత్ సరఫరా కూడా నిలిపివేయకపోవడం వ్యవస్థలోని జవాబుదారీతనంపై అనేక సందేహాలను రేకెత్తిస్తున్నది. సచివాలయం విద్యుత్ బకాయిలు కేవలం ఒక్క నెలకు సంబంధించినవి కావు. గత రెండేళ్లుగా పేరుకుపోతున్న బకాయిలు సెప్టెంబర్ నెల బిల్లు జనరేట్ అయ్యే సమయానికి ఏకంగా 24 కోట్ల 66 లక్షల 48 వేల 161 రూపాయలకు చేరుకున్నాయి. దీనికి సెప్టెంబర్ నెల బిల్లు 69 లక్షల 44 వేల 865



రూపాయలను కలిపితే మొత్తం పెండింగ్ మొత్తం 25 కోట్ల 35 లక్షల 93 వేల 26 రూపాయలుగా నమోదైంది. ప్రతి నెలా విద్యుత్ వినియోగాన్ని దక్షిణ డిస్కం అధికారులు నమోదు చేస్తున్నారు. మీటర్ రీడింగ్ తీసి బిల్లులు జనరేట్ చేసి సచివాలయానికి అందిస్తున్నారు. అయితే బిల్లులు చెల్లించారా లేదా అనే అంశాన్ని పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాల్సిన అకౌంట్స్, ఆపరేషన్ విభాగాలు తమ బాధ్యతను ఎంతవరకు నిర్వర్తిస్తున్నాయనే అంశం ఇప్పుడు కీలకంగా మారింది. బిల్లులు చెల్లించకపోయినా సరఫరా కొనసాగడం వల్ల బకాయిలు నిరంతరం పెరుగుతున్నాయి. ఇక్కడ మరో ముఖ్యమైన అంశం తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల ఆర్థిక పరిస్థితి. ఇప్పటికే డిస్కంలు నష్టాల్లో ఉన్నాయని, విద్యుత్ రంగాన్ని ఆర్థికంగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం చెబుతున్నది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్వయంగా ఇంధన శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. విద్యుత్ పొదుపుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పలుమార్లు సూచనలు చేస్తున్నారు. అయినప్పటికీ సచివాలయంలో విద్యుత్ వినియోగం, బిల్లుల చెల్లింపు విషయంలో నిర్లక్ష్యం కొనసాగుతున్నట్లు ఈ వివరాలు సూచిస్తున్నాయి. సాయంత్రం వేళల్లో భవనానికి అలంకరణగా ఏర్పాటు చేసిన లైట్లు వెలుగుతుండటం, ఏసీలు, ఇతర విద్యుత్ పరికరాల వినియోగం కొనసాగడం ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ పొదుపు చర్యల అమలుపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఒకవైపు సామాన్య వినియోగదారుల నుంచి బిల్లులు కచ్చితంగా వసూలు చేస్తూ, మరోవైపు ప్రభుత్వ కార్యాలయాల బకాయిలపై ఉదాసీనంగా వ్యవహరించడం సమానత్వ సూత్రానికి విరుద్ధంగా కనిపిస్తున్నది. మొత్తంగా తెలంగాణ సచివాలయం విద్యుత్ బకాయిల వ్యవహారం కేవలం పాతిక కోట్ల రూపాయల చెల్లింపులకు సంబంధించిన సమస్య మాత్రమే కాదు. ఇది ప్రభుత్వ శాఖల ఆర్థిక క్రమశిక్షణ, అధికారుల బాధ్యత, ప్రజాధనం వినియోగం, విద్యుత్ పంపిణీ సంస్థల జవాబుదారీతనానికి సంబంధించిన కీలక అంశం. ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణకు ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నప్పుడు విద్యుత్ బిల్లుల చెల్లింపులు ఎందుకు నిరంతరం పెండింగ్‌లో ఉంటున్నాయనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. సామాన్యుడి ఇంటికి బిల్లు రాకపోతే కనెక్షన్ కట్ చేసే నిబంధన.. ప్రభుత్వ కార్యాలయాల విషయంలోనూ సమానంగా అమలవుతుందా అనే చర్చ మొదలైంది. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా పర్యవేక్షణ వ్యవస్థను పటిష్టం చేయాల్సిన అవసరం కనిపిస్తున్నది. ప్రభుత్వ కార్యాలయాలే విద్యుత్ బిల్లుల చెల్లింపులో ఆదర్శంగా నిలవకపోతే ప్రజలకు ఆర్థిక క్రమశిక్షణ గురించి చెప్పే మాటలకు విశ్వసనీయత ఎలా వస్తుందనే అంశం ఇప్పుడు తెలంగాణలో చర్చనీయాంశంగా మారింది.

కాలేజీలపై ఎల్‌నినో ఎఫెక్ట్



మొదటిపేజీ తరువాయి

ఈసారి నీటి కొరత కూడా ప్రధాన కారణంగా మారడం హైదరాబాద్‌లో పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. విద్యార్థుల చదువులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు కాలేజీలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి పెట్టాయి. సెలవుల సమయంలో ఆన్‌లైన్ తరగతులు నిర్వహించనున్నట్లు నారాయణ, శ్రీ చైతన్య యాజమాన్యాలు స్పష్టం చేశాయి. ఇందుకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను త్వరలో విడుదల చేస్తామని, తల్లిదండ్రులు సహకరించాలని కోరాయి. తిరిగి కాలేజీలు ఎప్పుడు ప్రారంభమవుతాయనే విషయాన్ని కూడా తర్వాత తెలియజేస్తామని ప్రకటించాయి. ఈ నిర్ణయం విద్యార్థుల విద్యా ప్రణాళికపై ప్రభావం పడకుండా తీసుకున్న చర్యగా కనిపిస్తోంది. అయితే ఆన్‌లైన్ తరగతులు నిర్వహించడం ద్వారా సిలబస్‌ను పూర్తి చేయగలిగినప్పటికీ, విద్యార్థులకు ప్రత్యక్ష బోధనలో లభించే అనుభవం, తరగతి గది వాతావరణం కొంతవరకు తగ్గే అవకాశం ఉంది. ముఖ్యంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్షల సన్నాహాలు కీలకంగా ఉన్న సమయంలో ఇలాంటి పరిణామాలు ప్రాధాన్యత సంతరించుకుంటున్నాయి. హైదరాబాద్‌లో నీటి సమస్య కేవలం కొన్ని కాలేజీలకే పరిమితమయ్యే పరిస్థితి కనిపించడం లేదు. మాదాపూర్, కూకట్‌పల్లి, మియాపూర్, బాచుపల్లి, నిజాంపేట్ వంటి ప్రాంతాల్లో భారీ సంఖ్యలో ప్రైవేట్ విద్యాసంస్థలు ఉన్నాయి. వీటిలో వేలాది మంది విద్యార్థులు హాస్టళ్లలో ఉంటూ విద్యను అభ్యసిస్తున్నారు. విద్యార్థుల రోజువారీ అవసరాలకు తాగునీరు, స్నానానికి నీరు, వంటకు నీరు, పారిశుద్ధ్య నిర్వహణకు నీరు తప్పనిసరి. ఇలాంటి పరిస్థితుల్లో నీటి సరఫరా తగ్గిపోతే హాస్టళ్ల నిర్వహణ తీవ్రంగా ప్రభావితమవుతుంది. ముఖ్యంగా భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో బోర్‌వెల్స్‌పై ఆధారపడే హాస్టళ్లకు ఇబ్బందులు పెరుగుతున్నాయి. ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడం కూడా పెద్ద సవాలుగా మారే అవకాశముంది. నీటి అవసరాలు భారీగా ఉండటంతో ట్యాంకర్ల సరఫరా ఆలస్యమైతే విద్యార్థుల దైనందిన జీవితం అస్తవ్యస్తమయ్యే ప్రమాదం ఉంది. ఇదిలా ఉంటే, హైదరాబాద్‌లో రాబోయే రోజుల్లో నీటి కొరత మరింత పెరిగే అవకాశం ఉందని జలమండలి హెచ్చరిస్తున్నట్లు సమాచారం. వాతావరణ పరిస్థితులు, ఎల్ నినో ప్రభావం, భూగర్భ జలాల తగ్గుదల వంటి అంశాలు నగర నీటి నిర్వహణపై ఒత్తిడిని పెంచుతున్నాయి. ఈ పరిస్థితుల్లో మిగిలిన ప్రైవేట్ కాలేజీలు కూడా నారాయణ, శ్రీ చైతన్య విద్యాసంస్థల తరహాలో ఆన్‌లైన్ తరగతుల వైపు మొగ్గు చూపే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే ఇది అన్ని కాలేజీలకు తప్పనిసరి నిర్ణయమని చెప్పలేం. ఆయా విద్యాసంస్థల్లో నీటి సరఫరా పరిస్థితి, హాస్టల్ వసతులు, స్థానిక నిర్వహణ ఆధారంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. మరోవైపు నీటి ట్యాంకర్లకు డిమాండ్ పెరిగితే వాటి సరఫరా, ఖర్చులు కూడా విద్యాసంస్థలకు భారంగా మారవచ్చు. దీంతో విద్యార్థుల చదువులతో పాటు కాలేజీల నిర్వహణ కూడా కీలక సవాలును ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతోంది. మొత్తంగా చూస్తే, హైదరాబాద్‌లో మొదలైన నీటి కొరత ఇప్పుడు విద్యారంగాన్ని కూడా ప్రభావితం చేస్తోంది. దీపావళి సెలవుల ప్రకటనతో తాత్కాలికంగా విద్యార్థులకు ఉపశమనం లభించినప్పటికీ, అసలు సమస్య నీటి సరఫరా పునరుద్ధరణపైనే ఆధారపడి ఉంది. నగరంలో నీటి వినియోగాన్ని నియంత్రించడం, ప్రత్యామ్నాయ నీటి వనరులను సమర్థంగా ఉపయోగించడం, హాస్టళ్లలో నీటి వృథాను తగ్గించడం వంటి చర్యలు అత్యవసరంగా మారుతున్నాయి. విద్యాసంస్థలు కూడా నీటి నిల్వలు, ట్యాంకర్ సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణపై ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన అవసరం ఉంది. లేకపోతే నీటి సంక్షోభం మరింత తీవ్రమైతే విద్యార్థుల విద్యా కార్యకలాపాలు కూడా దీర్ఘకాలం ప్రభావితమయ్యే అవకాశం ఉంటుంది. హైదరాబాద్‌లో నీటి కొరత సమస్య ఇప్పుడు ప్రజలకే కాదు, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశంగా మారింది. రాబోయే రోజుల్లో పరిస్థితులు ఎలా మారుతాయి, మరిన్ని కాలేజీలు ఆన్‌లైన్ బాట పడతాయా, నీటి సరఫరా ఎప్పుడు సాధారణ స్థితికి చేరుకుంటుందనే అంశాలు నగర విద్యారంగంలో కీలకంగా మారనున్నాయి.

మాట నిలబెట్టుకున్న కేటీఆర్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

మస్కట్‌లో ఉపాధి కోసం వెళ్లి అనూహ్య పరిస్థితుల్లో చిక్కుకుపోయిన తెలంగాణ మహిళకు ఎట్టకేలకు విముక్తి లభించింది. ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి విదేశాలకు పంపిన ఏజెంట్ మోసం చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గానికి చెందిన తుప్పుడు లక్ష్మి సురక్షితంగా స్వదేశానికి చేరుకున్నారు. అయితే ఈ ప్రయాణంలో ఆమె కుటుంబం పడిన ఆవేదన అంతా ఇంతా కాదు. కన్నతల్లి విదేశాల్లో కష్టాల్లో ఉందని తెలిసినా, ఆమెను ఎలా వెనక్కి తీసుకురావాలో తెలియక కుమారుడు రాజు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఎన్నో ప్రయత్నాలు చేసినా సమస్య పరిష్కారం కాకపోవడంతో చివరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఆశ్రయించారు. ఈ వ్యవహారంలో కేటీఆర్ స్పందించిన తీరు, ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న విధానం ఇప్పుడు రాజకీయంగానే కాకుండా మానవీయ కోణంలోనూ చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా నెల రోజుల్లోనే తల్లిని ఇంటికి తీసుకొస్తానని కుమారుడికి భరోసా ఇచ్చి, ఆ మాటను కార్యరూపంలో పెట్టడం ఆ కుటుంబానికి పెద్ద ఊరటనిచ్చింది. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని గోకఫసల్వాడ గ్రామానికి చెందిన తుప్పుడు లక్ష్మి, ఆమె భర్త వెంకటప్ప ఉపాధి కోసం ఫిబ్రవరి 27న మస్కట్‌కు వెళ్లారు. విదేశాలకు వెళ్తే కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని ఆశించారు. అయితే అక్కడికి చేరుకున్న తర్వాత పరిస్థితులు పూర్తిగా భిన్నంగా మారాయి. ఏజెంట్ చెప్పిన పని ఒకటైతే, అక్కడ అప్పగించిన పని మరొకటి కావడంతో లక్ష్మి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనికి తోడు ఆమె పనిచేస్తున్న యజమాని పాస్‌పోర్టును తన వద్దే ఉంచుకుని, స్వదేశానికి తిరిగి



వెళ్లేందుకు అనుమతించలేదని కుటుంబ సభ్యులు వెల్లడించారు. సాధారణంగా విదేశాల్లో ఉద్యోగం చేస్తున్నవారికి పాస్‌పోర్టు అనేది అత్యంత కీలకమైన గుర్తింపు పత్రం. అదే చేతిలో లేకపోవడంతో లక్ష్మి పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. తనను విదేశాలకు పంపించిన ఏజెంట్‌ను సంప్రదించినా స్పందన లేకపోగా, తిరిగి భారత్‌కు పంపించేందుకు రూ.2 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేసినట్లు ఆమె కుటుంబానికి తెలిపింది. దీంతో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి ఏం చేయాలో అర్థంకాని పరిస్థితి ఏర్పడింది. ఇక లక్ష్మి కష్టాలను మరింత పెంచిన మరో అంశం కుటుంబ సభ్యులతో సంబంధాలు తెగిపోవడం. ఆమెకు అందుబాటులో ఉన్న వైఫై, సిమ్ కార్డు సేవలు నిలిచిపోవడంతో స్వదేశంలోని కుటుంబంతో మాట్లాడే అవకాశం కూడా లేకుండా పోయింది. విదేశీ గడ్డపై భాష, పని, పాస్‌పోర్టు సమస్యలతో సతమతమవుతున్న ఆమెకు స్వదేశంలో ఉన్న కుటుంబమే ప్రధాన ధైర్యం. చివరకు పక్కింటి వారి ఇంటర్నెట్ సహాయంతో తన కుమారుడు రాజును సంప్రదించి అక్కడ ఎదుర్కొంటున్న పరిస్థితులను వివరించారు. తల్లి పడుతున్న కష్టాలను తెలుసుకున్న రాజు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. తన తల్లిని ఎలాగైనా స్వదేశానికి తీసుకురావాలనే ఉద్దేశంతో పలువురిని సంప్రదించినప్పటికీ సమస్యకు పరిష్కారం లభించలేదు. దీంతో సెప్టెంబర్ 29న హైదరాబాద్‌లో కేటీఆర్‌ను కలిసి కుటుంబ పరిస్థితిని వివరించారు. బాధిత కుటుంబం చెప్పిన విషయాలను విన్న కేటీఆర్ వెంటనే స్పందించారు. నెల రోజుల్లోనే లక్ష్మిని సురక్షితంగా ఇంటికి తీసుకొస్తానని రాజుకు హామీ ఇచ్చారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా, ఈ సమస్యను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు లేఖ రాయడంతో పాటు అవసరమైన చర్యలు తీసుకున్నారు. కేటీఆర్ చొరవతో లక్ష్మిని స్వదేశానికి తీసుకొచ్చే ప్రక్రియ ముందుకు సాగింది. చివరకు ఆమె ఎలాంటి ప్రమాదం లేకుండా భారత్‌కు తిరిగి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. విదేశాలకు వెళ్లినప్పటి నుంచి ఎదుర్కొన్న ఇబ్బందులు, పాస్‌పోర్టు సమస్య, ఏజెంట్ వేధింపులు, కుటుంబంతో సంబంధాలు తెగిపోవడం వంటి పరిణామాల తర్వాత తిరిగి తనవారిని కలుసుకోవడం లక్ష్మికి ఎంతో భావోద్వేగమైన క్షణంగా మారింది. స్వదేశానికి చేరుకున్న అనంతరం మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌కు వెళ్లిన ఆమె కేటీఆర్‌ను స్వయంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తన కుటుంబం తీవ్ర ఆందోళనలో ఉన్న సమయంలో అండగా నిలిచారని, కుమారుడికి ఇచ్చిన మాట ప్రకారం నెల రోజుల్లోనే తనను ఇంటికి చేర్చారని భావోద్వేగంతో చెప్పారు. కష్టకాలంలో ఆదుకున్న వ్యక్తి చేసిన సహాయాన్ని జీవితాంతం మర్చిపోలేనని పేర్కొన్నారు. తన తల్లి సురక్షితంగా తిరిగి రావడంతో కుమారుడు రాజు, ఇతర కుటుంబ సభ్యుల్లోనూ ఆనందం నెలకొంది.

మద్యం సేవించి వాహనం నడిపిన ఇద్దరికి జైలు శిక్ష

- ఆర్జీఐఏ ట్రాఫిక్ పోలీసుల కఠిన చర్యలు
- 18 కేసుల్లో రూ.36,600 జరిమానా

రాజేంద్రనగర్, విశాల భారతి : ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఆర్జీఐఏ ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా నవంబర్ 3వ తేదీన మొత్తం 18 ట్రాఫిక్ కేసులను పరిష్కరించి, నిందితులకు రూ.36,600 జరిమానా విధించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరిని రాజేంద్రనగర్ పదో ప్రత్యేక న్యాయస్థానంలోని న్యాయమూర్తి కె. వేణుగోపాల్ రెడ్డి ఎదుట హాజరుపరిచారు. విచారణ అనంతరం జె. మహేందర్‌కు ఒక రోజు సాధారణ జైలు శిక్షతో పాటు రూ.2,000 జరిమానా, ఎస్. చంద్రశేఖర్‌కు ఒక రోజు సాధారణ జైలు శిక్షతో పాటు రూ.2,000 జరిమానా విధించారు. ఇక మిగిలిన మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసుల్లో ఐదుగురికి కలిపి రూ.23,200 జరిమానా విధించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ఆరు కేసుల్లో నిందితులకు మొత్తం రూ.9,400 జరిమానా విధించారు. రహదారి భద్రతను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై నిరంతరం చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని కోరారు.

సెంట్రలైజ్డ్ పర్చేజ్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలి

- అధిక ధరలకు నాసిరకం సరుకుల సరఫరా విద్యార్థుల
- చెలగాటం ఆడొద్దు
- ఎస్ఎఫ్ఐ భద్రాచలం పట్టణ కార్యదర్శి కొప్పుల రవీందర్

భద్రాచలం, విశాలభారతి: రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాలకు సెంట్రలైజ్డ్ పర్చేజ్ విధానం ద్వారా సరఫరా చేస్తున్న నిత్యావసర సరుకుల ధరలు మార్కెట్ ధరల కంటే అధికంగా ఉండటంతో పాటు, కొన్ని సరుకుల నాణ్యతపై కూడా తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని ఎస్ఎఫ్ఐ భద్రాచలం పట్టణ కార్యదర్శి కొప్పుల రవీందర్. పే



ర్కొన్నారు.విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. నాసిరకం సరుకులతో భోజనం తయారు చేయడం వల్ల విద్యార్థుల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. మరోవైపు అధిక ధరలకు సరుకులు కొనుగోలు చేయాల్సి రావడంతో హాస్టళ్ల నిర్వహణ నిధులపై అదనపు భారం పడుతోందని తెలిపారు. దీంతో విద్యార్థులకు ప్రతిరోజూ అందించాల్సిన గుడ్లు, పాలు, చికెన్, కూరగాయలు తదితర పౌష్టికాహార పదార్థాల కొనుగోలుకు నిధుల కొరత ఏర్పడుతోందని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో హాస్టల్ నిర్వాహకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.కావున ప్రభుత్వం తక్షణమే స్పందించి సెంట్రలైజ్డ్ పర్చేజ్ విధానంలో సరఫరా చేస్తున్న సరుకుల ధరలు, నాణ్యతపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మార్కెట్ ధరలతో పోల్చి అధిక ధరలకు సరఫరా చేస్తున్న విధానాన్ని సమీక్షించి, నాణ్యత లేని సరుకుల సరఫరాను నిలిపివేయాలని కోరారు.అలాగే హాస్టళ్లకు అవసరమైన సరుకులను స్థానిక మార్కెట్లలో నాణ్యతతో కూడిన తక్కువ ధరలకు కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించాలని, కొనుగోళ్లలో పారదర్శకత పాటిస్తూ హాస్టళ్లకు తగినన్ని నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యార్థుల ఆరోగ్యం, పౌష్టికాహారం, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత సెంట్రలైజ్డ్ పర్చేజ్ విధానాన్ని తక్షణమే నిలిపివేసి, పారదర్శకమైన స్థానిక కొనుగోలు విధానాన్ని అమలు చేయాలి. లేనిపక్షంలో విద్యార్థుల హక్కుల కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

విశాల భారతి కథనానికి అధికారుల తక్షణ స్పందన

- ప్రజా సమస్యను వెలుగులోకి తెచ్చిన విశాల భారతి
- రంగంలోకి దిగిన రవాణా శాఖ!
- కురవిలో బడి పిల్లల వాహనాలపై ఆర్టీఏ ప్రత్యేక తనిఖీలు..
- ఓవర్‌లోడ్ ఆటోలు సీజ్.. నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై కొరడా!

మహబూబాబాద్ జిల్లా
విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్







ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకొస్తూ ప్రజల గొంతుకగా నిలుస్తున్న విశాల భారతి దినపత్రిక కథనానికి రవాణా శాఖ అధికారులు తక్షణమే స్పందించారు. పాఠశాల విద్యార్థుల భద్రతను గాలికి వదిలేస్తూ పరిమితికి మించి పిల్లలను ఆటోలు, టాటా మ్యాజిక్ వాహనాల్లో తరలిస్తున్న తీరుపై విశాల భారతి దినపత్రికలో ప్రచురితమైన ప్రత్యేక కథనం అధికార యంత్రాంగాన్ని కదిలించింది. దీంతో కురవి మండలంలో రవాణా శాఖ అధికారులు రంగంలోకి దిగి ప్రత్యేక తనిఖీలను ముమ్మరం చేశారు.

విశాల భారతి కథనం.. అధికారుల కార్యాచరణ!

సమస్యను గుర్తించి వార్తగా ప్రచురించడమే కాకుండా ప్రజల భద్రతకు సంబంధించిన అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో విశాల భారతి కీలక పాత్ర పోషించింది. కథనంపై స్పందించిన జిల్లా రవాణా శాఖ అధికారి శంకర్ నాయక్ ఆదేశాల మేరకు కురవి మండల కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాల్లో వరుసగా రెండో రోజు తనిఖీలు కొనసాగించారు. విద్యార్థులను తరలించే ఆటోలు, టాటా మ్యాజిక్ వాహనాలు, పాఠశాల బస్సులను క్షుణ్ణంగా పరిశీలించారు.

అధికారుల కొరడా.. ఓవర్‌లోడ్ వాహనాలు సీజ్!

విద్యార్థులను పరిమితికి మించి ఎక్కించుకొని ప్రయాణిస్తున్న ఆటోలతో పాటు సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలపై అధికారులు చర్యలు చేపట్టారు. రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్, బీమా, డ్రైవింగ్ లైసెన్స్ తదితర పత్రాలను పరిశీలించి నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలను సీజ్ చేశారు. విద్యార్థుల ప్రాణాలకు ముప్పు కలిగించే నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించబోమన్న రీతిలో అధికారులు తనిఖీలు నిర్వహించారు.

రవాణా శాఖ అధికారుల ప్రత్యేక చొరవ!

జిల్లా రవాణా శాఖ అధికారి శంకర్ నాయక్ ఆదేశాలతో మోటార్ వాహన తనిఖీ అధికారులు ఎస్. వెంకట్ రెడ్డి, ఖాసీం, సుందర్‌లాల్ క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి వాహన యజమానులకు నిబంధనలపై అవగాహన కల్పించారు. పాఠశాలల యాజమాన్యాలు, వాహన యజమానులు విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, తల్లిదండ్రులు కూడా ఓవర్‌లోడ్ వాహనాల్లో పిల్లలను పంపించవద్దని సూచించారు.

ప్రజల సమస్యకు పత్రిక గొంతుక..
పరిష్కారానికి అధికారుల చర్యలు!

విశాల భారతి ప్రచురించిన కథనంపై రవాణా శాఖ అధికారులు వెంటనే స్పందించి తనిఖీలు చేపట్టడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పత్రికలు పోషించే పాత్రకు, సమస్యపై స్పందించి చర్యలు చేపట్టే అధికారుల బాధ్యతకు ఈ పరిణామం నిదర్శనంగా నిలుస్తోంది. అయితే ఈ తనిఖీలు ఒక్కరోజు హడావుడిగా మిగిలిపోకుండా నిరంతరం కొనసాగించాలని, విద్యార్థుల భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించే వాహన యజమానులు, పాఠశాలల యాజమాన్యాలపైకూడా నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



మియాపూర్ భూములను అమ్మొద్దు

- కాలనీవాసులకు పట్టాలివ్వాలి
- మిగులు భూమిని ప్రజా ప్రయోజనాలకు కేటాయించాలి
- యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాధగోని రవి డిమాండ్

శేరిలింగంపల్లి - విశాల భారతి

మియాపూర్ సర్వే నంబర్లు 100, 101లోని 550 ఎకరాల ప్రభుత్వ భూమిని విక్రయించకుండా ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలని యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాధగోని రవి డిమాండ్ చేశారు. స్టాలిన్‌నగర్, ముజాఫర్ అహ్మద్‌నగర్ కాలనీల్లో దశాబ్దాలుగా నివసిస్తున్న వారికి ఇంటి పట్టాలు ఇచ్చి చట్టబద్ధత కల్పించాలని కోరారు. మిగులు భూమిని ప్రజా అవసరాలకు కేటాయించాలని సూచించారు. మంగళవారం వామపక్ష పార్టీల నాయకులతో కలిసి కాలనీలను సందర్శించిన రవి మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అప్పగించకుండా కాపాడాలని కోరారు. భూముల పరిరక్షణ కోసం తమ పార్టీ ఎన్నో ఏళ్లుగా పోరాడుతోందని తెలిపారు. ప్రభుత్వ భూమిని విక్రయిస్తే ప్రజా పోరాటాలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు డి.జి. నరసింహారావు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యుడు జే.వి. చలపతిరావు, మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు హన్మేష్, ఎస్‌యూసీఐ(సి) రాష్ట్ర కమిటీ సభ్యుడు జానీ పాషా తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

- డిసెంబర్ 15 నుంచి నిరవధిక సమ్మెకు సిద్ధం
- శేరిలింగంపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారికి సమ్మె నోటీసు

శేరిలింగంపల్లి-విశాల భారతి



ఆశా వర్కర్ల సమస్యలను తెలంగాణ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ శేరిలింగంపల్లి జోన్ కార్యదర్శి కొంగరి కృష్ణ డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఆయన అధ్వర్యంలో ఆశా వర్కర్లు శేరిలింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) వైద్యాధికారికి మంగళవారం సమ్మె నోటీసు అందజేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించకపోతే డిసెంబర్ 15 నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని ఆశా వర్కర్లు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కొంగరి కృష్ణ మాట్లాడుతూ ఆశా వర్కర్లు ప్రజారోగ్య పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్నప్పటికీ వారి సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ఆశా వర్కర్లకు భద్రత కల్పించే విధంగా రూ.50 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, మరణించిన ఆశా వర్కర్ల కుటుంబాలకు మట్టి ఖర్చుల కింద రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని వెంటనే అందించాలని కోరారు.ఏఎన్ఎం, జీఎన్ఎం శిక్షణ పూర్తి చేసిన ఆశా వర్కర్లకు అర్హతను బట్టి ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని కొంగరి కృష్ణ డిమాండ్ చేశారు. రెండో పీఆర్సీ ప్రకారం ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.30 వేలు చెల్లించాలని, ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నింటినీ ఆశా వర్కర్లకు కూడా వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో ఆశా వర్కర్లు నిరంతరం సేవలందిస్తున్నారని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలకంగా పనిచేస్తున్నారని తెలిపారు. అయినప్పటికీ తక్కువ పారితోషికంతో అనేక రకాల బాధ్యతలను నిర్వహించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి వారికి న్యాయం చేయాలని కోరారు.ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే డిసెంబర్ 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే నిరవధిక సమ్మెలో ఆశా వర్కర్లు పాల్గొంటారని కొంగరి కృష్ణ స్పష్టం చేశారు. ఈ మేరకు ముందస్తు చర్యల్లో భాగంగా శేరిలింగంపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారికి సమ్మె నోటీసు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు వనజ, నీరజ, సలీమా, ధర్మజన్, హేమలత తదితరులు పాల్గొన్నారు.

టౌన్‌ప్లానింగ్ కాదు.. వసూళ్ల ప్లానింగ్!

- ఆల్విన్ కాలనీ సర్కిల్-51లో ఇన్‌చార్జి టీపీఎస్ ఆగడాలు
- 'ప్రైవేట్ సైన్యం'తో అక్రమ నిర్మాణాల వద్ద విచ్చలవిడి దందాలు
- పొలిటికల్ హస్తం.. ఇన్‌చార్జిల పర్యవేక్షణ లేమితో అక్రమార్కులకు పండుగే!

శేరిలింగంపల్లి - విశాల భారతి

రాజధాని నగరంలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిని కాపాడాల్సిన టౌన్‌ప్లానింగ్ విభాగం కొందరు అధికారుల కాసుల కక్కుర్తితో నిలువునా దిగజారిపోతోంది. అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యతను పక్కనపెట్టి, వాటినే తమ సంపాదన మార్గాలుగా మలుచుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా ఆల్విన్ కాలనీ సర్కిల్ 51 పరిధిలో ఇన్‌చార్జి టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ (టీపీఎస్) వ్యవహరిస్తున్న తీరుపై స్థానికులు, నిర్మాణదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల అమలును గాలికొదిలేసి, అక్రమ నిర్మాణాల వద్ద దందాలు చేయడమే లక్ష్యంగా ఇక్కడి యంత్రాంగం పనిచేస్తోందనే విమర్శలు తీవ్రస్థాయికి చేరాయి.

అధికారం లేని 'ప్రైవేటు సైన్యం' ప్రత్యక్షం..

సర్కిల్ పరిధిలో టౌన్‌ప్లానింగ్ విభాగాన్ని ఒక ప్రైవేటు ముఠా శాసిస్తున్నట్లు స్పష్టమవుతోంది. అధికారిక హోదా గానీ, కనీస అర్హత గానీ లేని కొందరు వ్యక్తులు ఇన్‌చార్జి టీపీఎస్ నీడలా వెంట తిరుగుతూ క్షేత్రస్థాయిలో అక్రమాలకు పాల్పడుతున్నారు. ఎక్కడైనా కొత్తగా పునాది పడినా, స్లాబ్ వేసేందుకు సిద్ధమైనా ఈ ప్రైవేటు ముఠా అక్కడ వాలిపోతోంది. అనుమతుల పేరుతో నిర్మాణదారులను, యజమానులను భయభ్రాంతులకు గురిచేస్తూ, పనులు నిలిపివేస్తామని బెదిరింపులకు దిగుతున్నారు. ఆ తర్వాత సెటిల్‌మెంట్ల పేరుతో లక్షలాది రూపాయలు దండుకుంటున్నారు. పై అధికారుల కంటపడకుండా ఈ ప్రైవేటు సైన్యం ద్వారా భారీగా మూటలు వెనకేసుకుంటున్నారనే ప్రచారం సర్కిల్ పరిధిలో జోరుగా సాగుతోంది.




జీ+2 అనుమతితో జీ+4 భవనం..
హనుమాన్ టెంపుల్ రోడ్డులో ఘోరం..

హైదర్‌నగర్ హనుమాన్ టెంపుల్ రోడ్డులో జరుగుతున్న ఓ భారీ నిర్మాణమే అధికారుల మామూళ్ల దందాకు నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోంది. ఇక్కడ కేవలం జీ+2 వరకు మాత్రమే అనుమతి పొంది, దర్జాగా జీ+4కు పైగా పెంట్‌హౌస్‌తో సహా నిర్మాణం చేపట్టారు. అనుమతులకు మించి యథేచ్ఛగా నిర్మాణం సాగుతున్నా, స్థానికుల నుంచి వరుస ఫిర్యాదులు వెళ్లినా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారు. భవనం నిర్మాణం దాదాపు చివరి దశకు చేరుకున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక భారీ స్థాయిలో చేతులు మారాయనే అనుమానాలు బలపడుతున్నాయి.

రాజకీయ అండతో 'వి డోంట్ కేర్' వైఖరి..

అనుమతులను అడ్డం పెట్టుకుని ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపడుతున్న సదరు వ్యక్తికి డివిజన్ స్థాయిలోని ఓ కీలక నేత అండదండలు పుష్కలంగా ఉన్నట్లు తెలుస్తోంది. పొలిటికల్ అండ చూసుకుని అధికారులు సైతం అక్రమ నిర్మాణాలపై కనీస చర్యలు తీసుకోవడానికి వెనకాడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. ఏవైనా ఫిర్యాదులు వస్తే 'వి డోంట్ కేర్' అంటూ ఇన్‌చార్జి టీపీఎస్ నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారని బాధితులు వాపోతున్నారు. నిబంధనల ప్రకారం ఇల్లు కట్టుకునే సామాన్యులకు మాత్రం నోటీసుల మీద నోటీసులు ఇస్తూ వేధింపులకు గురిచేసే అధికారులు, భారీ దందాలు చేసే అక్రమార్కులకు మాత్రం పూర్తి మద్దతు ఇస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు.



ఇద్దరూ ఇన్‌చార్జిలే.. కొరవడిన పర్యవేక్షణ..

ఆల్విన్ కాలనీ సర్కిల్ 51లో పరిస్థితి ఇంతగా దిగజారడానికి అధికారుల నియామకంలో నిర్లక్ష్యమే ప్రధాన కారణమని స్పష్టమవుతోంది. ఇటు టౌన్‌ప్లానింగ్ ఏసీపీ, అటు టీపీఎస్ ఇద్దరూ ఇన్‌చార్జిలుగానే కొనసాగుతుండటంతో బాధ్యతారాహిత్యం పెరిగిపోయింది. పూర్తిస్థాయి అధికారులు లేకపోవడంతో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. తాత్కాలిక బాధ్యతల్లో ఉన్న అధికారులు తమ జేబులు నింపుకోవడానికే ప్రాధాన్యం ఇస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

ఉన్నతాధికారులు స్పందించాల్సిందే..!

ఆల్విన్ కాలనీ సర్కిల్ 51లో జరుగుతున్న అక్రమాలపై ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఇన్‌చార్జి టీపీఎస్ వ్యవహారశైలి, ప్రైవేటు వ్యక్తుల జోక్యం, హనుమాన్ టెంపుల్ రోడ్డులోని అక్రమ నిర్మాణంపై నిష్పక్షపాతంగా విజిలెన్స్ విచారణ జరిపించాలి. తక్షణమే ఇన్‌చార్జి పాలనకు స్వస్తి చెప్పి, పూర్తిస్థాయి అధికారులను నియమించి అక్రమ నిర్మాణాలను ప్రారంభ దశలోనే అడ్డుకోవాలని స్థానికులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.




యెల్లమ్మబండ ఎస్‌సీటీపీ పునఃప్రారంభానికి చర్యలు

- పునఃప్రారంభానికి ముందే అవసరమైన జాగ్రత్తలు
- డీసీ చాముండేశ్వరి

శేరిలింగంపల్లి - విశాల భారతి

యెల్లమ్మబండలోని ఎస్‌సీటీపీ (సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్) పునఃప్రారంభానికి అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఆల్విన్ కాలనీ సర్కిల్ ఉప కమిషనర్ ఇ. చాముండేశ్వరి, డీఈ-ఎస్‌డబ్ల్యూఎం అధికారులు రామ్‌కీ సిబ్బందితో కలిసి ప్లాంట్‌ను పరిశీలించారు. ప్లాంట్ పరిసరాల్లో పారిశుధ్య పరిస్థితులు, నిర్వహణ తీరు, పునఃప్రారంభానికి అవసరమైన ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా రామ్‌కీ సంస్థ హెడ్‌తో చర్చించిన అధికారులు ఎస్‌సీటీపీని తిరిగి ప్రారంభించే ముందు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై దృష్టి సారించారు. ప్లాంట్‌లో అవసరమైన సాంకేతిక, పారిశుధ్య ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. పునఃప్రారంభం అనంతరం ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ప్లాంట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు సిబ్బంది భద్రత, వ్యర్థాల నిర్వహణ, ప్లాంట్ సక్రమంగా పనిచేసేలా అవసరమైన సన్నద్ధత వంటి అంశాలను పరిశీలించారు. ఎస్‌సీటీపీ పునఃప్రారంభానికి ముందు అన్ని జాగ్రత్తలను పాటించి, సంబంధిత విభాగాలతో సమన్వయం చేసుకోవాలని రామ్‌కీ సిబ్బందికి సూచించారు.ప్లాంట్ పునఃప్రారంభం ద్వారా పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగుపడేలా చర్యలు చేపట్టాలని, నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలని అధికారులు సూచించారు.

బీఆర్ఎస్‌లో చేరనున్న అవుకు దామోదర్‌రెడ్డి



శేరిలింగంపల్లి - విశాల భారతి

హైదర్‌నగర్ 243వ డివిజన్‌కు చెందిన అవుకు దామోదర్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు. నవంబర్ 4న బుధవారం ఉదయం 10 గంటలకు తెలంగాణ భవన్‌లో నిర్వహించనున్న కార్యక్రమంలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆశీస్సులతో, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామారావు ఆశీస్సులతో, కూకట్‌పల్లి ఎమ్మెల్యే, శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి మాధవరం కృష్ణారావు నేతృత్వంలో పార్టీలో చేరనున్నట్లు దామోదర్‌రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా తన ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, అనుచరులు, బంధుమిత్రులు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై తనకు ఆశీస్సులు అందించాలని ఆయన కోరారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో జరిగే ఈ చేరిక కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యం

- అధికారులతో కలిసి హైదర్‌నగర్, నందమూరినగర్ కాలనీల్లో మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పాదయాత్ర

శేరిలింగంపల్లి - విశాల భారతి




హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని హైదర్‌నగర్, నందమూరినగర్ కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటామని మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం విద్యుత్, జలమండలి అధికారులతో కలిసి కాలనీల్లో పాదయాత్ర నిర్వహించి స్థానికుల సమస్యలను ఆయన ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కాలనీల్లో నెలకొన్న తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను స్థానికులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను పరిశీలించిన నార్నె శ్రీనివాసరావు.. అత్యవసర సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజల నుంచి వచ్చిన వినతులు, తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణనలోకి తీసుకుని డివిజన్‌లో అత్యవసరంగా ఉన్న ప్రాంతాలకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తామని ఆయన తెలిపారు. నిత్యం సమస్యలు ఎదుర్కొంటున్నప్రాంతాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామన్నారు. చిన్న సమస్య అయినా తన దృష్టికి వస్తే పరిష్కారం కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు.కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తూ ప్రజలకు స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడమే తన లక్ష్యమని నార్నె శ్రీనివాసరావు పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మెరుగైన ప్రజా జీవనానికి అవసరమైన వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానన్నారు.శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ సహకారంతో హైదర్‌నగర్ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని నార్నె శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో హైదర్‌నగర్ విద్యుత్ ఏఈ మాధురి, లైన్‌మెన్ కాలి, జలమండలి మేనేజర్ విలియం ప్రకాష్, సూపర్‌వైజర్ నరేంద్ర, జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

మియాపూర్ భూములు ఉద్యమకారుల కుటుంబాలకు కేటాయించాలి

- నివాసితులను భయాందోళనలకు గురిచేయొద్దు
- ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి
- 550 ఎకరాల భూములను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టొద్దు
- తెలంగాణ రక్షణ సేన గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్

శేరిలింగంపల్లి - విశాల భారతి



మియాపూర్‌లోని సర్వే నంబర్లు 100, 101లోని భూములను అర్హులైన తెలంగాణ ఉద్యమకారులు, ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన వారి కుటుంబాలు, గృహవసతి లేని నిరుపేదలకు కేటాయించాలని తెలంగాణ రక్షణ సేన గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు, శేరిలింగంపల్లి ఇంచార్జ్ వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇటీవల సుప్రీంకోర్టు సర్వే నంబర్లు 100, 101లోని భూములను ప్రభుత్వ భూములుగా గుర్తిస్తూ తీర్పు నిచ్చిన నేపథ్యంలో వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ మంగళవారం టీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆయా ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మియాపూర్ ప్రాంతంలో సుమారు 30 ఏళ్లుగా దాదాపు 15 వేల పేద, నిరుపేద కుటుంబాలు నివసిస్తున్నాయని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో అక్కడి నివాసితుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని, ప్రభుత్వం వెంటనే వారికి భరోసా కల్పిస్తూ స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు.ఇప్పటికే నివాసం ఉంటున్న పేద కుటుంబాల జోలికి వెళ్లబోమని కలెక్టర్ ఒకవైపు చెబుతుండగా, మరోవైపు ఖాళీగా ఉన్న భూములతో పాటు మొత్తం 550 ఎకరాల భూములను విక్రయిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం వల్ల స్థానికుల్లో అయోమయం నెలకొందని చంద్రశేఖర్ ప్రసాద్ అన్నారు. ప్రభుత్వం, అధికారులు చేస్తున్న పరస్పర విరుద్ధ ప్రకటనలతో ఎవరి మాట నమ్మాలో తెలియక ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని పేర్కొన్నారు.మియాపూర్‌లోని ప్రభుత్వ భూములను కేవలం వాణిజ్య ప్రయోజనాల కోసం కార్పొరేట్ సంస్థలకు కేటాయించకుండా.. పేదల సంక్షేమానికి వినియోగించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులు, ప్రాణత్యాగం చేసిన ఉద్యమకారుల కుటుంబాలతో పాటు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సొంత గృహవసతి లేని అర్హులైన నిరుపేదలకు ఈ భూములను కేటాయించాలని కోరారు.ఎంఏ నగర్, స్టాలిన్ నగర్, పీఏ నగర్, ప్రశాంత్ నగర్ తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. అక్కడి నిరుపేదల ఇళ్లను క్రమబద్ధీకరించి వారికి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం తక్షణమే ఈ అంశంపై స్పష్టమైన విధాన ప్రకటన చేయాలని కోరారు.మియాపూర్ భూముల విషయంలో ప్రభుత్వం పేదల ప్రయోజనాలను విస్మరించి కార్పొరేట్ సంస్థలకు భూములు కట్టబెట్టే ప్రయత్నం చేస్తే తెలంగాణ రక్షణ సేన తీవ్రంగా వ్యతిరేకిస్తుందని వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ హెచ్చరించారు. స్థానిక పేదలకు అన్యాయం జరిగితే తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పేదల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని స్పష్టం చేశారు

123వ డివిజన్‌లో అభివృద్ధి పనుల పరిశీలన

- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశాలు
- క్షేత్రస్థాయిలో పర్యటించిన జీహెచ్ఎంసీ ఎస్ఈ నరేందర్ గౌడ్



రాజేంద్రనగర్, విశాల భారతి : రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని 123వ డివిజన్ హైదర్షాకోట్ పరిధిలో కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆయన ఆదేశాల మేరకు మంగళవారం జీహెచ్ఎంసీ ఎస్ఈ నరేందర్ గౌడ్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో పర్యటించి అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇటీవల పలు కాలనీలకు చెందిన ప్రజలు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిసి తమ ప్రాంతాల్లో రహదారులు, మురుగు నీటి కాలువలు, పార్కుల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, నూతన పార్కుల నిర్మాణం వంటి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల విజ్ఞప్తిపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి, పెండింగ్‌లో ఉన్న పనులను గుర్తించి అవసరమైన అంచనాలు సిద్ధం చేసి త్వరితగతిన పనులు చేపట్టాలని ఆదేశించారు.ఈ నేపథ్యంలో ఎస్ఈ నరేందర్ గౌడ్ శివసాయి నగర్‌లో పార్కు అభివృద్ధి పనులు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమీపంలో నూతన పార్కు ఏర్పాటు, శివసాయి నగర్ లైన్ నంబర్ 5, సాయి వాల్మీకి నగర్‌లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అదేవిధంగా తిరుమల హిల్స్ కాలనీలో అర్ధాంతరంగా నిలిచిపోయిన రహదారి నిర్మాణ పనులను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కాలనీవాసులు తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను ఎస్ఈ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను పరిశీలించిన ఆయన, అవసరమైన పనులకు త్వరితగతిన అంచనాలు సిద్ధం చేసి, నిధుల కేటాయింపు తదితర ప్రభుత్వ ప్రక్రియలు పూర్తయిన అనంతరం అభివృద్ధి పనులను చేపట్టి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ.. డివిజన్‌లోని కాలనీలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపుతున్నారని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులు త్వరగా పూర్తయితే కాలనీవాసులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు హరీష్ గౌడ్, రమేష్ గౌడ్, కోశాధికారి కృష్ణ అగర్వాల్, మోహన్, పరమేష్, తిరుపతి, చిట్టిబాబు, వినోద్, శారద, బాహుబలి వినయ్, దిలీప్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ భరోసా..!

- కార్యకర్తల ఇళ్లకు వెళ్లి పరామర్శించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్
- స్టేషన్ గుండ్రతిమడుగులో ప్రమాద బాధితులు, సీనియర్ నాయకుల ఆరోగ్య పరిస్థితులు



కురవి విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్; పార్టీ నాయకులు, కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వారి వెన్నంటి ఉంటాననే భరోసాను మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ సత్యవతి రాథోడ్ చాటుకున్నారు. డోర్నకల్ నియోజకవర్గం కురవి మండలం స్టేషన్ గుండ్రతిమడుగు గ్రామంలో మంగళవారం పర్యటించిన ఆమె ఇటీవల ప్రమాదాలకు గురై, శస్త్రచికిత్సలు చేయించుకొని ఇళ్ల వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పలువురు నాయకులను పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్న గ్రామ మాజీ సర్పంచ్ పాల్యాలాలు నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు దేవత్ కబీర్ శస్త్రచికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటుండగా ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. అలాగే ఇటీవల ప్రమాదంలో రెండు చేతులు విరిగి చికిత్స అనంతరం కోలుకుంటున్న ఇస్లావత్ బద్రును కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ధైర్యం చెప్పారు. బాధితులు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ శ్రేణుల అనారోగ్యం, ఆపద సమయంలో నేరుగా వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో బోడ శ్రీను నాయక్, భూక్య కోటేష్, వీరన్న, సూర్య, తేజావత్ రాజు, భూక్య ధన్సింగ్, చిన్న, శ్రీను, చందు, రకేష్, మాణిక్ రావు, భూక్య రమేష్, లోక్య, సురేష్, రుడావత్, సుమన్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

గంజాయి, నాటుసారా ముఠాలపై ఎక్సైజ్ శాఖ ఉక్కుపాదం!

- రైల్వే ట్రాక్ పక్కన 1.4 కిలోల గంజాయి పట్టివేత.
- ఇద్దరు మహిళలు పట్టుబాటు..
- 10 లీటర్ల నాటుసారా, భారీగా ముడిసరుకు స్వాధీనం





మహబూబాబాద్ జిల్లా విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్; జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, నాటుసారా తయారీ, విక్రయాలపై ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు ముమ్మరం చేశారు. అక్రమ దందాలకు అడ్డుకట్ట వేసే లక్ష్యంతో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో గంజాయితో పాటు నాటుసారా తయారీకి ఉపయోగించే ముడిసరుకును భారీగా స్వాధీనం చేసుకున్నారు. డిప్యూటీ కమిషనర్ దత్తురాజ్ గౌడ్, అసిస్టెంట్ కమిషనర్ నవీన్ చంద్ర ఆదేశాల మేరకు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కరంచంద్ పర్యవేక్షణలో మహబూబాబాద్ రైల్వే స్టేషన్ పరిసరాలు, కురవి గేట్ సమీపంలో గంజాయి రవాణాపై సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా అనంతారం రోడ్డులో రైల్వే ట్రాక్ పక్కన చెట్ల పొదల్లో దాచిన 1.4 కిలోల ఎండు గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు కురవి మండలంలోని భాంగ్యా తండా, రాయిని పట్నం, ఇస్లావత్ తండా గ్రామాల్లో నాటుసారా తయారీ, విక్రయాలపై దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఇద్దరు మహిళలు నాటుసారాతో పట్టుబడగా, వారి వద్ద నుంచి 10 లీటర్ల నాటుసారాతో పాటు 50 కిలోల నల్లబెల్లం, 20 కిలోల పటికను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసులు నమోదు చేశారు. నాటుసారా కేసుల్లో పట్టుబడిన ముగ్గురు వ్యక్తులను కురవి, బయ్యారం తహసీల్దార్ల ఎదుట హాజరుపరిచి బైండోవర్ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ రాంప్రసాద్ మాట్లాడుతూ..గంజాయి, నాటుసారా అక్రమ వ్యాపారాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ రవాణా, తయారీ, విక్రయాలకు పాల్పడితే చట్టపరంగా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఈ దాడుల్లో ఎస్ఐ శ్రీనివాస్, ట్రైనీ ఎస్ఐ ధనలక్ష్మి, కానిస్టేబుళ్లు నాగరాజు, గోపి, జాన్ పాషా పాల్గొన్నారు.

శుద్ధి చేసిన నీటిని పునర్వినియోగించుకోవాలి

- తాగునీటిని కాపాడుకోవడమే లక్ష్యంగా ముందస్తు చర్యలు అభినందనీయం : దరిపల్లి రాజశేఖర్‌రెడ్డి



విశాల భారతి, ఎల్ బి నగర్ : హైదరాబాద్ నగర భవిష్యత్ నీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని మురుగునీటి శుద్ధి కేంద్రాల ద్వారా శుద్ధి చేసిన నీటిని పునర్వినియోగంలోకి తీసుకురావాలన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం అభినందనీయమని టీపీసీసీ అధికార ప్రతినిధి, మాజీ జీహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్ దరిపల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని 18 మురుగునీటి శుద్ధి కేంద్రాల ద్వారా రోజుకు 1,186 మిలియన్ లీటర్ల నీటిని శుద్ధి చేసే సామర్థ్యం ఉందని తెలిపారు. ఈ నీటిని పార్కులు, తోటలు, రోడ్ల శుభ్రత, వాహనాల శుభ్రత, భవన నిర్మాణాలు, పరిశ్రమల అవసరాలకు వినియోగించాలని సూచించారు. శుద్ధి చేసిన నీటి సరఫరా కోసం ప్రత్యేక పైపులైన్లు ఏర్పాటు చేసి నగరమంతా విస్తరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఒక్క నీటి చుక్క కూడా వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. తాగునీటిని తాగడానికి మాత్రమే ఉపయోగిస్తూ, ఇతర అవసరాలకు శుద్ధి చేసిన నీటిని వినియోగించడం ద్వారా భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించవచ్చని దరిపల్లి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు.

ఓటర్ల నమోదులో సాంకేతిక సమస్యలు పరిష్కరించాలి

- జనసేన నాయకుడు ఆముదాల రమేష్ వినతిపత్రం



చౌటుప్పల్, విశాలభారతి: వరంగల్‌ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అర్హులైన పట్టభద్రుల ఓటరు నమోదు ఆన్ లైన్ వెబ్ సైట్ లో నెలకొన్న సాంకేతిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, గడువు పెంచి అందరికీ అవకాశం కల్పించాలని కోరుతూ జనసేన పార్టీ నాయకులు, మునుగోడు నియోజకవర్గ పట్టభద్రుల పి ఓ సి ఆముదాల రమేష్ జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. గత రెండు రోజులుగా పట్టభద్రుల ఓటరు నమోదు కోసం ఏర్పాటు చేసిన ఆన్ లైన్ వెబ్ సైట్ సక్రమంగా పనిచేయకపోవడం వల్ల జిల్లాలోని అనేకమంది పట్టభద్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, మండల కేంద్రాల్లో నివసించే నిరుద్యోగ యువత, ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉద్యోగులు, ఇతర రంగాల్లో పనిచేస్తున్న పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నప్పటికీ వెబ్ సైట్ లో తలెత్తిన సాంకేతిక సమస్యల కారణంగా దరఖాస్తులను సమర్పించలేకపోతున్నారని తెలిపారు. నవంబర్ 6వ తేదీతో దరఖాస్తుల స్వీకరణ గడువు ముగియనున్న నేపథ్యంలో, వెబ్ సైట్ సక్రమంగా పనిచేయకపోవడం వల్ల ఎంతోమంది అర్హులైన పట్టభద్రులు తమ విలువైన ఓటు హక్కును నమోదు చేసుకునే అవకాశాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రధాన డిమాండ్లు:


1. పట్టభద్రుల ఓటరు నమోదు ఆన్ లైన్ వెబ్ సైట్ లో ఏర్పడిన సాంకేతిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.
2. వెబ్ సైట్ పనిచేయకపోవడం వల్ల దరఖాస్తు చేసుకోలేకపోయిన అర్హులైన పట్టభద్రులకు అదనపు గడువు కల్పించేలా సంబంధిత ఎన్నికల అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకోవాలి.
3. జిల్లా మరియు మండల స్థాయిలో ప్రత్యేక సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసి, పట్టభద్రులకు ఓటరు నమోదు ప్రక్రియలో అవసరమైన సహాయ సహకారాలు అందించాలి.
4. ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల పట్టభద్రులకు విస్తృత అవగాహన కల్పించాలి.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, సాంకేతిక సమస్యల కారణంగా ఒక్క అర్హుడైన పట్టభద్రుడు కూడా తన ఓటు హక్కును నమోదు చేసుకునే అవకాశాన్ని కోల్పోకూడదని తాము భావిస్తున్నట్లు ఆముదాల రమేష్ పేర్కొన్నారు.

ఈ సమస్య తీవ్రతను గుర్తించి తక్షణమే స్పందించి, యాదాద్రి భువనగిరి జిల్లాలోని అర్హులైన పట్టభద్రులందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటరు నమోదు చేసుకునే అవకాశం కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో మామిడాల రమేష్,పీక ప్రవీణ్,ఉట్కూరు సంతోష్,కలకోట ప్రశాంత్,బెల్లంకొండ నరేష్,రాజబోయిన రాజు పాల్గొన్నారు.

మందుల విక్రయాల్లో మెడికల్ షాపుల ఇష్టారాజ్యం

- బిల్లు అడిగితే కంప్యూటర్ సాకులు.
- వినియోగదారుల హక్కులకు బహిరంగ తూట్లు!
- జిల్లావ్యాప్తంగా మెడికల్ షాపులపై ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి.
- బిల్లులు ఇవ్వని షాపులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.
- మహబూబాబాద్ వినియోగదారుల రక్షణ మండలి నాయకుల డిమాండ్.


MAHABUBABAD CONSUMER'S WELFARE SOCIETY
(Reg.No. 3505/93 Affiliated to CATCO)
మహబూబాబాద్ వినియోగదారుల సంక్షేమ మండలి
H.No. 2-3-46, Hanuman Bazar, Town & Dist. MAHABUBABAD - 506101

President MAMIDALA SATYANARAYANA Advocate Cell : 9849775997 | General Secretary MAISA SRINIVASULU Cell : 9866921866 | Treasurer PATTABHI LAXMAIAH Cell : 9959225390

శ్రీయుత గౌరవనీయులైన జిల్లా ఔషధ నియంత్రణ అధికారి గారికి,
మహబూబాబాద్ జిల్లా.

విషయం : మహబూబాబాద్ జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులలో నిర్వహిస్తున్న మెడికల్ షాపులలో మందులు కొనుగోలు చేసిన వినియోగదారులకు తప్పనిసరిగా సరైన బిల్లులు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి.

సందర్భం: వినియోగదారుల నుండి అందిన మౌఖిక ఫిర్యాదులు.



మామిడాల సత్యనారాయణ. అధ్యక్షులు

మహబూబాబాద్ జిల్లా విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్; ప్రజల ఆరోగ్యంతో ముడిపడిన మందుల విక్రయాల్లో పారదర్శకత మాయమవుతోందా? డబ్బులు వసూలు చేసుకోవడంలో ముందుండే మెడికల్ షాపులు.. బిల్లు ఇవ్వాల్సి వస్తే మాత్రం సాకులతో తప్పించుకుంటున్నాయా? కంప్యూటర్ పనిచేయడం లేదంటూ వినియోగదారులను వెనక్కి పంపించే విధానానికి ఇకనైనా అడ్డుకట్ట వేయాలని మహబూబాబాద్ వినియోగదారుల రక్షణ మండలి నాయకులు డిమాండ్ చేశారు. మండలి అధ్యక్షుడు మామిడాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాసులు, కోశాధికారి పట్టాభి లక్ష్మయ్య, కార్యదర్శి ఎస్.కె. జానీ మాట్లాడుతూ జిల్లాలోని పలు ప్రైవేట్ ఆసుపత్రుల ప్రాంగణాల్లో, ఇతర ప్రాంతాల్లో నిర్వహిస్తున్న మెడికల్ షాపుల్లో మందులు కొనుగోలు చేసిన వినియోగదారులకు బిల్లులు ఇవ్వడం లేదని ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. బిల్లు అడిగితే కంప్యూటర్ పనిచేయడం లేదని, ఆలస్యమవుతుందని చెబుతూ మందుల వివరాలను లెడ్జర్‌లో నమోదు చేసి పంపిస్తున్నారని పేర్కొన్నారు. బిల్లు అడగడం వినియోగదారుడి హక్కు.. ఇవ్వడం విక్రేత బాధ్యత! కంప్యూటర్ పనిచేయకపోవడం వ్యాపారుల సమస్యే తప్ప, వినియోగదారులకు బిల్లు నిరాకరించడానికి అది సాకుగా మారకూడదని స్పష్టం చేశారు. బిల్లు లేకపోవడంతో మందుల ధరలు, బ్యాచ్ నంబర్లు, గడువు తేదీలకు సంబంధించిన ఆధారాలు వినియోగదారులకు అందకుండా పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

అధికారుల తనిఖీలు ఎక్కడ?

ఈ సమస్యపై ఇప్పటికే జిల్లా డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్‌కు ప్రాతినిధ్య పత్రం అందజేసినట్లు నాయకులు వెల్లడించారు. జిల్లాలోని అన్ని రిటైల్ మెడికల్ షాపులతో పాటు ప్రైవేట్ ఆసుపత్రుల ప్రాంగణాల్లోని షాపులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని కోరారు. ప్రతి విక్రయానికి నగదు లేదా క్రెడిట్ మెమో జారీ చేస్తున్నారా? మందుల విక్రయ రికార్డులు, బ్యాచ్ నంబర్లు, గడువు తేదీల వివరాలు నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నారా? అనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని డిమాండ్ చేశారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు!

బిల్లులు ఇవ్వకుండా వినియోగదారులను ఇబ్బందులకు గురిచేసే షాపులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, తనిఖీల్లో నిర్లక్ష్యం వహించకుండా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. మందులు కొనుగోలు చేసిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, బిల్లు ఇవ్వడానికి నిరాకరించే షాపుల వివరాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మందుల వ్యాపారం పేరుతో వినియోగదారుల హక్కులను తాకట్టు పెట్టొద్దు.. ప్రతి విక్రయానికి బిల్లు ఇవ్వాలి..నిబంధనలు పాటించాలి.. ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలి! అని మహబూబాబాద్ వినియోగదారుల రక్షణ మండలి నాయకులు స్పష్టం చేశారు.

తడిసిన ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతు

విశాల భారతి, పోతంగల్/కోటగిరి: నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలంలోని గన్నారం బస్వాపూర్ వద్ద సోమవారం సాయంత్రం కురిసిన అకాల వర్షంతో అన్నదాతలు ఆగమాగమయ్యారు. నోటి కాడి ముద్ద తడిసిపోయింది. సోమవారం కురిసిన వర్షానికి వడ్లు తడిసి ముద్దయింది. దీంతో మంగళవారం రైతులు ఉదయం వడ్లను అరబెట్టారు.దీంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. కొనుగోలు వేగవంతం చేయకపోవడంతోనే ఈ పరిస్థితి నెలకొంది అని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధన్యం కొనుగోలు వేగవంతం చేయాలని కోరుతున్నారు.

సింగరాజుపల్లి కలెక్టర్ కప్ మండలస్థాయి క్రీడా పోటీలు



దేవరుప్పుల విశాలభారతి: :మండలంలోని సింగరాజుపల్లి జెడ్పీ ఎస్ఎస్ పాఠశాలలో మంగళవారం కలెక్టర్ కప్ మండలస్థాయి ఇండోర్ క్రీడా పోటీలు నిర్వహించారు. చెస్ కార్యం, బ్యాడ్మింటన్ యోగాసనాలు తదితర విభాగాల్లో అండర్ 14 అండర్ 17 బాలబాలికలకు పోటీలు నిర్వహించారు. దివ్యాంగుల విభాగం లోను పోటీలు జరిగాయి. వివిధ విభాగాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. కార్యంలో మాదాపూరం ధర్మపురం సింగరాజు పల్లి విద్యార్థులు చెస్ లో దేవరుప్పుల సాయి ప్రశాంతి పాఠశాల విద్యార్థులు బ్యాట్మెంటల్ లో కడవండి దేవరుప్పుల విద్యార్థులు యోగాసనాల్లో కడవండి దేవరపుల విద్యార్థులు ప్రతిభ కనబరచి ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించారు. ఈ పోటీలను మండల విద్యాశాఖ అధికారి ఉప్పుగళ్ళ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఏ సుచిత్ర, రాజేంద్రకుమార్, విష్ణువర్ధన్ రెడ్డి, నాగుల రాజు, అధ్యక్షుడు పాండ్యా వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు చేసుకోవాలి

- నమోదుకు నవంబర్ 6 వరకు గడువు
- అర్హులైన పట్టభద్రులు వెంటనే నమోదు చేసుకోవాలి
- దాసరి గణేష్ యాదవ్ (జక్కలవారిగూడెం) 5వ వార్డ్ మెంబర్ మునుగోడు యూత్ కాంగ్రెస్ నాయకులు



మునుగోడు, విశాల భారతి: వరంగల్‌ఖమ్మంనల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలనుకునే అర్హులైన పట్టభద్రులు వెంటనే ఓటరుగా నమోదు చేసుకోవాలని దాసరి గణేష్ యాదవ్ (జక్కలవారిగూడెం) 5వ వార్డ్ మెంబర్ మునుగోడు యూత్ కాంగ్రెస్ నాయకుడు కోరారు. పట్టభద్రుల ఓటరు నమోదు గడువు నవంబర్ 6తో ముగియనున్న నేపథ్యంలో అర్హులైన వారంతా గడువులోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా దాసరి గణేష్‌యాదవ్ మాట్లాడుతూ..ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి ఎంతో ముఖ్యమైనదని, ఓటు వేయడం హక్కుతో పాటు బాధ్యత కూడా అని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనుకునే పట్టభద్రులు చివరి తేదీ వరకు వేచి చూడకుండా వెంటనే నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధే లక్ష్యంగా రాజగోపాల్ రెడ్డి పోరాటం అభినందనీయం


- నర్రి లింగస్వామి



సంస్థాన్ నారాయణపురం,విశాల భారతి: మునుగోడు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నర్రి లింగస్వామి (ఆరో తేజ్) అన్నారు. మంగళవారం సంస్థాన్ నారాయణపురంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా కొనసాగుతున్న తక్కువ సమయంలోనే రాజగోపాల్ రెడ్డి తన పట్టుదలతో కోట్లాది రూపాయల అభివృద్ధి నిధులను సాధించారని కొనియాడారు. ఆ నిధులతో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. కేవలం మునుగోడుకే పరిమితం కాకుండా, రాష్ట్ర రాజకీయాల్లోనూ సమీకరణాలను ప్రభావితం చేస్తూ, పార్టీ విజయాలను శాసించగల నాయకత్వ శక్తి రాజన్న సొంతమని అన్నారు. అభివృద్ధితో పాటు రాజకీయంగా కూడా తనదైన ముద్ర వేస్తూ ముందుకు సాగుతున్న నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని ప్రశంసించారు. మునుగోడుపై ఉన్న ప్రేమతోనే రాజగోపాల్ రెడ్డి నిధుల కోసం ప్రభుత్వంతో కొట్లాడి మరీ తీసుకొస్తున్నారని, ఆయన నాయకత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రతో హోరెత్తిన నారాయణపురం

- 75 కిలోమీటర్ల సీపీఐ(ఎం) పాదయాత్ర,చౌటుప్పల్ ఆర్డీఓ కి వినతి



చౌటుప్పల్, విశాలభారతి: నారాయణపురం మండల రైతుల జీవనాడి అయిన రాచకొండ ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పూర్తి చేసి శాశ్వత సాగు, తాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) చేపట్టిన 79.3 కిలోమీటర్ల మహా పాదయాత్ర విజయవంతంగా ముగిసింది. మర్రిగూడ మండలం చెర్లగూడెం శివన్నగూడెం రిజర్వాయర్ నుండి ఆదివారం ప్రారంభమైన ఈ పాదయాత్ర 3 రోజుల పాటు 28 గ్రామాల మీదుగా సాగి మంగళవారం చౌటుప్పల్ ఆర్డీఓ కార్యాలయానికి చేరుకుంది. నారాయణపురం మండలం 63,630 ఎకరాల విస్తీర్ణంలో 44,335 మంది జనాభా ఉన్నారు. ఇందులో 44,567 ఎకరాలు సాగుభూమి. 7 పెద్ద చెరువులు, 69 చిన్న చెరువులు, కుంటలు ఉన్నా అవన్నీ వర్షాలకే పరిమితం. ప్రతి ఏటా రైతులు సాగునీటి కోసం అల్లాడుతున్నారు. రాచకొండ ఎత్తిపోతల పథకం వస్తేనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం అని సీపీఐ(ఎం) నాయకులు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుతో సాగునీటితో పాటు తాగునీటి కష్టాలు కూడా తీరుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర బృందంలో సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, దోడ యాదిరెడ్డి, మల్లేపల్లి లలిత, గుంటూరు శ్రీనివాసచారి, ఐత రాజు, గాలయ్య, ఆరుట్ల రాజు, కేసాని కృష్ణ, గుండు జంగయ్య, ఉప్పలపల్లి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. చౌటుప్పల్ ఆర్డీఓ కార్యాలయం వద్ద జరిగిన ముగింపు సభలో మాజీ ఎమ్మెల్సీ, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, రైతు సంఘం నాయకులు పి. జంగారెడ్డి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దోనూరు నర్సిరెడ్డి, జిల్లా నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, మాటూరి బాలరాజు గౌడ్, పాలడుగు నాగార్జున, బండ శ్రీశైలం, ఎండి పాషా, రాగిరి కిష్టయ్య, కోట రామచంద్రారెడ్డి, గంగాదేవి సైదులు, గోశిక కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల సేవలు ప్రజారోగ్యానికి కీలకం: డాక్టర్ రవి



మరిపెడ విశాల భారతి: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆశా కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. మంగళవారం పీహెచ్‌సీలో ఆయన ఆధ్వర్యంలో ఆశా డే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణుల ఆరోగ్య సంరక్షణ, నవజాత శిశువుల పోషణ, పిల్లలకు వందశాతం టీకాలు, టీబీ వ్యాధి నియంత్రణ, దీర్ఘకాలిక వ్యాధుల గుర్తింపు, సీజనల్ వ్యాధుల నివారణపై ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు లక్ష్మీకుమారి, మాధవి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పసిబిడ్డకు అండగా మహిళా కానిస్టేబుల్

- విచారణ సమయంలో చంటి బిడ్డను అక్కున చేర్చుకున్న దీప



విశాల భారతి, ఎల్బీనగర్ : విధి నిర్వహణలో బాధ్యతతో పాటు మానవత్వాన్ని చాటుకున్నారు మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని చైతన్యపురి పోలీస్ స్టేషన్ మహిళా కోర్టు కానిస్టేబుల్ దీప. ఎల్బీనగర్ ప్రత్యేక పోక్సో న్యాయస్థానానికి చంటి బిడ్డతో విచారణకు హాజరైన బాధితురాలు ఇబ్బంది పడకుండా ఆమెకు అండగా నిలిచారు. విచారణ కొనసాగుతున్న సమయంలో పసికందును తన చేతుల్లోకి తీసుకుని తల్లిలా ఆలనాపాలనా చూసుకున్నారు. విధి నిర్వహణలో మాతృత్వం, మానవీయతను చాటిన మహిళా కానిస్టేబుల్ దీపను న్యాయవాదులు, పోలీసు సిబ్బంది అభినందించారు.

చంపాపేటలో ప్రజా సౌకర్యాల పునర్వ్యవస్థీకరణకు వినతి

- లైబ్రరీ, హెల్త్, యూత్ సెంటర్లకు అనువైన స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి



విశాల భారతి, ఎల్బీనగర్: చంపాపేట డివిజన్‌లో ప్రజలకు అవసరమైన సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావాలని కోరుతూ గూడూరు అవినాష్‌రెడ్డి నాయకత్వంలో చంపాపేట ప్రజలు, యువత జోనల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చంపాపేటకు మంజూరైన లైబ్రరీని గాంధీ బొమ్మ విగ్రహం వద్ద నిరుపయోగంగా ఉన్న మోడల్ మార్కెట్‌లోకి మార్చాలని కోరారు. అక్కడ ప్రతిపాదించిన స్కైడ్ సెంటర్‌ను వెంటనే రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా చంపాపేట ఎస్సీ బస్తీలోని ఫంక్షన్ హాల్‌లో మంజూరైన హెల్త్ సెంటర్, యూత్ సెంటర్లను మోడల్ మార్కెట్ వెనుక ఉన్న ఇండోర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సౌకర్యాలు అందుబాటులోకి వస్తే పేద, బలహీన, వెనుకబడిన వర్గాల ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత ప్రతిపాదనలపై అధికారులు సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రామాపురం, రమేష్, మణిధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు తక్షణమే విడుదల చేయాలి : కటకం నర్సింగ్‌రావు



విశాల భారతి, ఎల్ బి నగర్: తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మన ఆలోచన సాధన సమితి (మాస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కటకం నర్సింగ్‌రావు డిమాండ్ చేశారు. మన ఆలోచన సాధన సమితి కేంద్ర కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా విద్యార్థి విభాగం కన్వీనర్‌గా నియమితులైన పుప్పాల కర్ణాకర్‌కు ఆయన నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కటకం నర్సింగ్‌రావు మాట్లాడుతూ.. ఇంటర్మీడియట్, బీటెక్, డిగ్రీ, ఫార్మసీ తదితర ఉన్నత విద్యా కోర్సులు అభ్యసిస్తున్న వేలాది మంది విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి చదువుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి కళాశాలలకు నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేసి విద్యార్థుల చదువులకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాస్ ఉపాధ్యక్షుడు నేరెళ్ల దేవేందర్‌జీ, అధికార ప్రతినిధి మంగిలిపల్లి శంకర్ గంగపుత్ర, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెద్దవూరే బ్రహ్మయ్య, సోషల్ మీడియా ఇన్‌చార్జి కైరాం కొండ నర్సింగ్ గంగపుత్ర, సింగారం రవీందర్ గంగపుత్ర, నర్సింగ్, బోనగిరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పెద్ద అంబర్‌పేట్–మల్లన్నగుట్ట రోడ్డుకు రూ.20 కోట్ల అదనపు నిధులు

- రోడ్డు విస్తరణకు ప్రజలు సహకరించాలి : సిద్ధెంకి కృష్ణారెడ్డి



విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ : పెద్ద అంబర్‌పేట్-మల్లన్నగుట్ట రోడ్డు అభివృద్ధికి అదనంగా రూ.20 కోట్ల నిధులు మంజూరు చేయడంతో పాటు, టూ లేన్ రోడ్డును డివైడర్‌తో కూడిన ఫోర్ లేన్‌గా విస్తరించేందుకు, మల్లన్నగుట్ట వద్ద ఫోర్ లేన్ బ్రిడ్జి మంజూరు చేసినందుకు పెద్ద అంబర్‌పేట్ గ్రామ ప్రజల తరపున మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సిద్ధెంకి కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అండదండలతో, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో, రోడ్ల కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డి చొరవతో రోడ్డు అభివృద్ధికి అదనపు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ రహదారి విస్తరణతో ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు, ప్రయాణం సులభతరం అవుతుందని పేర్కొన్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా విద్యుత్ స్తంభాల మార్పిడి పనులను డీఈ బాలు, ఏఈ, కాంట్రాక్టర్ ఆధ్వర్యంలో ప్రారంభించినట్లు తెలిపారు. రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న నిర్మాణాల పరిసరాల్లోని గృహ యజమానులు అభివృద్ధి పనులకు సహకరించాలని గ్రామ ప్రజల తరపున విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుతూ, ఈ అభివృద్ధి పనులకు తోడ్పడిన ప్రజాప్రతినిధులు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

బోర్‌వెల్ రంగాన్ని కాపాడాలి

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు గ్రేటర్ హైదరాబాద్ బోర్‌వెల్స్ అసోసియేషన్ వినతి
- బోర్‌వెల్ రంగంపై ప్రభుత్వ నిర్ణయంతో భవిష్యత్తులో ఎదురయ్యే నష్టాలను వివరించిన ప్రతినిధులు



విశాలభారతి, అబ్దుల్లాపూర్ మెట్: ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో ఏర్పడుతున్న వాతావరణ మార్పుల నేపథ్యంలో బోర్‌వెల్ వ్యవస్థపై తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల భవిష్యత్తులో ఎదురయ్యే నష్టాలను వివరించేందుకు గ్రేటర్ హైదరాబాద్ బోర్‌వెల్స్ అసోసియేషన్ ప్రతినిధులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిశారు. బోర్‌వెల్ రంగాన్ని, దానిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల భవిష్యత్తును కాపాడాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోర్‌వెల్ రంగానికి ఎదురవుతున్న సమస్యలను, ప్రభుత్వ నిర్ణయాల వల్ల ఈ రంగంపై ఆధారపడిన కార్మికులు, వ్యాపారులు, వారి కుటుంబాలు ఎదుర్కొనే ఆర్థిక ఇబ్బందులను డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. బోర్‌వెల్ వ్యవస్థను పరిరక్షించేందుకు తగిన సూచనలు, ప్రత్యామ్నాయ చర్యలను పరిశీలించి సమస్యకు పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. వినతిపై సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అసెంబ్లీలో బోర్‌వెల్ రంగానికి సంబంధించిన సమస్యలపై చర్చించి, పరిష్కార దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు సమయం కేటాయించిన డిప్యూటీ సీఎంకు గ్రేటర్ హైదరాబాద్ బోర్‌వెల్స్ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ బోర్‌వెల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ముసుకు అంజిరెడ్డి, గౌరవాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ నర్సిరెడ్డి, ఉపాధ్యక్షుడు జంగయ్య గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నక్కల శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు 'రంగన్న ఆత్మీయ సమ్మేళనం

- కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి : కొత్తపల్లి జైపాల్ రెడ్డి

విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్: ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో నవంబర్ 4వ తేదీ బుధవారం బొంగ్లూర్ గేట్ సమీపంలోని ప్రమీదా గార్డెన్స్‌లో ఉదయం 10 గంటల నుంచి 'రంగన్న ఆత్మీయ సమ్మేళనం' నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బాటసింగారం రైతు సేవా సహకార సంఘం చైర్మన్, పెద్దఅంబర్‌పేట్ మున్సిపల్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, పసుమాముల మాజీ సర్పంచ్ కొత్తపల్లి జైపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమ్మేళనంలో కార్యకర్తలతో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆత్మీయంగా మమేకమై వారి అభిప్రాయాలను తెలుసుకోవడంతో పాటు, నియోజకవర్గ అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు.

రూ.6.78 కోట్ల నకిలీ కరెన్సీ ముఠా గుట్టురట్టు

- నలుగురు అరెస్ట్.. మరో ముగ్గురు పరారీ
- కుంట్లూరులో నకిలీ నోట్ల తయారీ కేంద్రం గుర్తింపు
- పోలీసులుగా నటిస్తూ ప్రజలకు కుచ్చుటోపీ



విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ : నకిలీ కరెన్సీ తయారీ, చలామణికి పాల్పడుతున్న ముఠా గుట్టును ఫ్యూచర్ సిటీ పోలీసులు రట్టు చేశారు. ఈ ముఠాకు చెందిన నలుగురిని అరెస్ట్ చేసి, రూ.6.78 కోట్ల ముఖ విలువ కలిగిన నకిలీ రూ.500 నోట్లను స్వాధీనం చేసుకున్నారు. మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు. మంగళవారం అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి, ఐపీఎస్, ఈ కేసు వివరాలను వెల్లడించారు. నవంబర్ 1న రామోజీ ఫిల్మ్ సిటీ ప్రధాన ద్వారం సమీపంలోని జాతీయ రహదారి 65పై పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, విజయవాడ వైపు వెళ్తున్న మారుతీ డిజైర్ కారులో నకిలీ కరెన్సీ నోట్లు గుర్తించారు. దీంతో మడుపోజు కర్ణాకర్, చిన్నోళ్ల మాణిక్యరెడ్డి, చెరుకుపల్లి రత్నాకర్‌రెడ్డి, కరణం అజయ్‌కుమార్‌లను అదుపులోకి తీసుకుని విచారించగా నకిలీ నోట్ల తయారీ వ్యవహారం వెలుగులోకి వచ్చినట్లు సీపీ తెలిపారు. అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు, షాద్‌నగర్ ఎస్ఓటీ బృందం సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు పేర్కొన్నారు.

కుంట్లూరులో రహస్యంగా నకిలీ నోట్ల తయారీ

నిందితులు కుంట్లూరులో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని నకిలీ కరెన్సీ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. అక్కడ కలర్ ప్రింటర్లు, స్కానర్లు, ల్యాప్‌టాప్‌లు, లామినేషన్ యంత్రాలు, నోట్ల కటింగ్ యంత్రాలు తదితర పరికరాలను ఉపయోగించి నకిలీ రూ.500 నోట్లను తయారు చేస్తున్నట్లు గుర్తించారు. నిందితుల నుంచి భారీ మొత్తంలో నకిలీ కరెన్సీతో పాటు తయారీకి ఉపయోగించిన సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు కమిషనర్ వివరించారు.

పోలీసులుగా నటిస్తూ డబ్బుల వసూళ్లు

నకిలీ కరెన్సీ తయారీ, చలామణితో పాటు నిందితులు ప్రజలను మోసం చేసేందుకు కొత్త పద్ధతిని అనుసరించినట్లు పోలీసులు గుర్తించారు. నకిలీ పోలీసు గుర్తింపు కార్డులు, వాకీటాకీలు, డమ్మీ పిస్టల్‌ను ఉపయోగించి పోలీసులుగా నటిస్తూ ప్రజలను బెదిరించి డబ్బులు వసూలు చేసినట్లు సీపీ వెల్లడించారు. ఈ ముఠా కార్యకలాపాలపై మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



పోలీసు బృందానికి సీపీ అభినందనలు

ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి, ఐపీఎస్, మహేశ్వరం డీసీపీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్, ఇబ్రహీంపట్నం ఏసీపీ కె.పి.వి. రాజు పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ నిర్వహించారు. షాద్‌నగర్ ఎస్ఓటీ ఇన్‌స్పెక్టర్ భూపాల్ శ్రీధర్, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్ రాజు, వారి సిబ్బంది సమన్వయంతో పనిచేసి ముఠాను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా ఆపరేషన్‌లో పాల్గొన్న పోలీసు అధికారులను, సిబ్బందిని కమిషనర్ అభినందించారు. ఈ కేసులో మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉండటంతో వారి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. నకిలీ కరెన్సీ తయారీ, పంపిణీ వెనుక ఉన్న ఇతర వ్యక్తుల ప్రమేయంపై దర్యాప్తు కొనసాగుతోందని

మాల్ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా




- మాల్ పశువుల సంత అభివృద్ధికి ఆర్డీవో సానుకూల స్పందన
- గ్రామాభివృద్ధికి అడ్డంకులు సృష్టించవద్దు
- దుష్ప్రచారాలను పట్టించుకోకుండా ముందుకు సాగుదాం
- అదనపు రేషన్ షాపు మంజూరుకు ఆర్డిఓ హామీ
- మాల్ సర్పంచ్ బెల్లి అశోక్

విశాల భారతి ఇబ్రహీంపట్నం: యాచారం మండలం మాల్ గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న గ్రామ సర్పంచ్ బెల్లి అశోక్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మంగళవారం ఇబ్రహీంపట్నం ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి, యాచారం ఎమ్మార్వో అయ్యప్పలను మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలను గురించి వివరించారు. మాల్ గ్రామపంచాయతీ పరిధిలోని పశువుల సంతలో గుంతలు ఏర్పడటంతో మట్టి పోసి చదును చేసేందుకు అనుమతి ఇవ్వాలని సర్పంచ్ కోరారు. గ్రామాభివృద్ధి పనుల్లో భాగంగా నిబంధనల ప్రకారం మట్టి పోయడంలో తప్పులేదని ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మార్వో కు సూచించినట్లు తెలిపారు. పశువుల సంత గ్రామపంచాయతీకి ప్రధాన ఆర్థిక వనరుగా ఉందని, ఏటా సుమారు కోటి రూపాయల వరకు వేలం ద్వారా ఆదాయం సమకూరే అవకాశం ఉన్న నేపథ్యంలో సంతను అభివృద్ధి చేయడం అవసరమని సర్పంచ్ బెల్లి అశోక్ వివరించారు. అయితే కొందరు సోషల్ మీడియాలో మట్టి మాఫియా పేరుతో దుష్ప్రచారం చేస్తున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.మాల్, మాల్ మార్కెట్, కిష్టన్‌పల్లి గ్రామాల్లో రేషన్ కార్డుల సంఖ్య అధికంగా ఉండటంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, అదనంగా మరో రేషన్ షాపు మంజూరు చేయాలని ఆర్డీవోను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆర్డీవో తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అనంతరం ఆర్డీవో అటెస్ట్ చేసిన జిరాక్స్ పత్రాలను యాచారం పోలీస్ స్టేషన్ సీఐకి అందజేశారు .ఈ సందర్భంగా సర్పంచ్ బెల్లి అశోక్ మాట్లాడుతూ మాల్ గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ఎన్ని దుష్ప్రచారాలు చేసినా వెనక్కి తగ్గకుండా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తానని తెలిపారు. అవసరమైతే సొంత నిధులు వెచ్చించేందుకు కూడా సిద్ధంగా ఉన్నానని, గ్రామ ప్రజలకు 24 గంటలూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రామలింగం, బట్టు ప్రియాంక లింగం, మాజీ సర్పంచ్ చిన్నోళ్ల జహంగీర్ పద్మజ, మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సోప్పరి శ్రీనివాస్, ఈశ్వర్, సిద్దగోని యాదయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు గిరి గలయ్య, గుండ్ల పల్లి మురళి, కానమోని శివ, బట్టు రాము, గొల్లపల్లి సాయి, సోషల్ మీడియా ఇన్‌చార్జి ముద్దం గణేష్,

ఆత్మహత్యలు ఏ సమస్యకు పరిష్కారం కావు



బాధిత కుటుంబాన్ని ఓదారుస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- క్షణికావేశంలో ఆత్మహత్యలకు పాల్పడొద్దు
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలి
- ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి
- బాధిత కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సాయం

విశాల భారతి,షాద్‌నగర్: కరీంనగర్‌లోని శాతవాహన విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్బీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న షాద్‌నగర్‌కు చెందిన దక్కలి సామాజిక వర్గ విద్యార్థిని డాకూరి చంద్రకళ ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర విషాదాన్ని కలిగించిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం బాధిత కుటుంబానికి 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు..అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసిస్తూ జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాల్సిన యువతి అర్ధంతరంగా తనువు చాలించడం బాధాకరమని పేర్కొన్నారు. జీవితంలో ఎన్ని సమస్యలు ఎదురైనా ఆత్మహత్య పరిష్కారం కాదని,యువత క్షణికావేశంలో విలువైన జీవితాలను ముగించుకోవద్దని ఎమ్మెల్యే సూచించారు.కష్టాలను ధైర్యంగా ఎదుర్కొంటూ విద్య ద్వారా ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. అట్టడుగు వర్గాల నుంచి ఎంతోమంది మహనీయులు కష్టపడి ఉన్నత స్థాయికి ఎదిగారని, వారిని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆగిర్యాల కృష్ణారెడ్డి, గిరిజన విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ రఘు నాయక్, జమృత్ ఖాన్, బాధేపల్లి సిద్ధార్థ, కౌన్సిలర్ మురళీమోహన్ ఆప్పి, కాంగ్రెస్ ఎస్సీ విభాగం నియోజకవర్గ చైర్మన్ జంగారి రవి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహులు, గోధ మాధవులు యాదవ్, చించేడ్ అనంతం, వీర్లపల్లి అన్వర్, సురేష్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గడ్డం జంగయ్య, గొర్ల రాము, మాజీ ఉపసర్పంచ్ సీతారాం, దేవగిరి కృష్ణ, దళిత సంఘాల నాయకులు సింగపగా జంగయ్య, ఎర్ర నర్సింహులు, భేరి లింగం తదితరులు పాల్గొన్నారు...

పేకాట స్థావరాలపై పోలీసుల మెరుపు దాడులు

శాల భారతి ,నసురుల్లాబాద్: కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండలంలో పేకాట స్థావరాలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి మెరుపు దాడులు నిర్వహించారు. మంగళవారం ఏఎస్సై గంగారం ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది మండలంలోని రెండు ప్రాంతాల్లో పేకాట స్థావరాలపై దాడులు చేసి మొత్తం ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని గ్రామ చెరువుకట్టపై పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు దాడి నిర్వహించి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.4,270 నగదు, రెండు సెల్‌ఫోన్లు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా మండలంలోని దుర్కి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న మరో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.970 నగదు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్సై గంగారం తెలిపారు.

నిత్యావసర ధరల పెరుగుదలపై బీఆర్ఎస్ మహిళా విభాగం నిరసన

- ఎల్బీనగర్‌లో మౌన ప్రదర్శన.. పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



విశాల భారతి, ఎల్బీనగర్: నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలపై పడుతున్న ఆర్థిక భారాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఎల్బీనగర్‌లో మౌన ప్రదర్శన నిర్వహించారు. ఎన్టీఆర్ మార్కెట్ నుంచి ఎల్బీనగర్ చౌరస్తా వరకు సాగిన ఈ నిరసనలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉన్న ధరలు, 2026లో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని ధరలను పోలుస్తూ మహిళా నాయకులు పట్టికను ప్రదర్శించారు. బియ్యం, వంట నూనె, గ్యాస్ సిలిండర్, పాలు, చక్కెర, పప్పులు, కూరగాయల ధరల పెరుగుదలతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై భారం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, నిత్యావసర ధరలను నియంత్రించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ మహిళా నాయకులు, బీఆర్ఎస్ మహిళా విభాగం ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ



విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ : సమగ్ర శిక్షా తెలంగాణ ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని భవిత కేంద్రంలో మండల స్థాయి దివ్యాంగ విద్యార్థుల క్రియాశీలత కార్యక్రమం నిర్వహించారు. దివ్యాంగ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు, వారి సామర్థ్యాలను గుర్తించి ప్రోత్సహించడం, విద్యా అభివృద్ధికి అవసరమైన సహకారం అందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. దివ్యాంగ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కార్యక్రమం ద్వారా సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామ సర్పంచ్ మందుగుల విజయ శ్రీశైలం గౌడ్, ఎంఈఓ జగదీశ్వర్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

రంగన్న ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

- తొర్రూర్ డివిజన్ అధ్యక్షులు కోశిక ఐలయ్య మాజీ కౌన్సిలర్



విశాలభారతి, ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయంగా మమేకమై, వారి అభిప్రాయాలు, సమస్యలు, సూచనలు తెలుసుకునేందుకు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నేడు ప్రమిద గార్డెన్ లో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్న రంగన్న ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మంగళవారం తొర్రూర్ డివిజన్ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ కోశిక ఐలయ్య కోరారు.

గ్రామ అభివృద్ధి కోసమే పనిచేస్తా

- 10 లక్షల రూపాయలతో అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభం
- అస్మత్ పూర్ గ్రామ సర్పంచ్ మంథని శివ యాదవ్



విశాలభారతి ఇబ్రహీంపట్నం: రంగారెడ్డి జిల్లా మంచాల మండలం అస్మత్ పూర్ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తీసుకొని గ్రామంలో దాదాపు 10 లక్షల రూపాయల తో నూతన గ్రామ పంచాయతీ నుండి డంపింగ్ యార్డ్ వరకు అండర్ డ్రైనేజ్ పనులు సర్పంచ్ మంథని శివయాదవ్ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యం

- బిఆర్ఎస్ నాయకులు - మంద జగన్

సికింద్రాబాద్, విశాల భారతి : సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు ఆశ వర్కర్లు ఎన్నింటి సర్వే చేపట్టారు. ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యమని బిఆర్ఎస్ నాయకులు, మాజీ వార్డు మెంబర్ మంద జగన్ తెలిపారు. బుధవారం బౌద్ధనగర్ డివిజన్ అంబర్ నగర్ పరిధిలోని పర్యటిస్తూ దోమల సమస్య ఎక్కువగా ఉండటంతో వెంటనే జిహెచ్ఎంసి అధికారులకు సమాచారం అందించారు. వెంటనే జిహెచ్ఎంసి అధికారులకు స్పందించి అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించి ప్రాంతంలో దోమల ఉద్ధృతి, పరిసరాల పరిశుభ్రతపై పరిశీలన చేపట్టి, దోమల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవడంపై దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలోసూపర్వైజర్లు చంద్రశేఖర్ రెడ్డి, అజయ్, శ్రీనివాస్ రెడ్డి, అనిల్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

వరద ముంపు నివారణకు రూ.5.95 కోట్ల నిధులు

- **మధుయాష్కి గౌడ్ చొరవతో పైపులైన్ నిర్మాణానికి నిధుల మంజూరు**



విశాల భారతి, ఎల్బీనగర్: సాహెబ్‌నగర్, బి.ఎన్. రెడ్డినగర్ డివిజన్ల పరిధిలో ఏళ్లుగా ప్రజలను వేధిస్తున్న వరద ముంపు సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ప్రత్యేక చొరవతో బి.ఎన్.రెడ్డినగర్‌లోని కాప్రాయి చెరువు నుంచి హయత్‌నగర్‌లోని కుమ్మరికుంట వరకు వరద నీటి పైపులైన్ నిర్మాణానికి రూ.5.95 కోట్ల నిధులు మంజూరయ్యాయని సాహెబ్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేతావత్ రమేష్‌నాయక్ తెలిపారు. టెండర్ ప్రక్రియ కూడా పూర్తయిందని, త్వరలో పనులు ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి వర్షాకాలంలో భారీ వర్షాల కారణంగా హరిహరపురం, బి.ఎన్.రెడ్డినగర్, శ్రీపురం కాలనీ, గాంధీనగర్, గాంధీనగర్ సౌత్, రంగారెడ్డి కాలనీ, అఖిలాండేశ్వరి నగర్, స్నేహమయి నగర్, పీవీఆర్ కాలనీ, పద్మావతి నగర్, బ్యాంక్ కాలనీ, మైల్‌స్టోన్ తదితర కాలనీలతో పాటు గుర్రంగూడ అటవీ ప్రాంతాన్ని ఆనుకుని ఉన్న ప్రాంతాలు వరద ముంపునకు గురవుతున్నాయని తెలిపారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇటీవల కాప్రాయి చెరువును సందర్శించిన మధుయాష్కి గౌడ్‌కు స్థానికులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు తమ సమస్యలను వివరించారని తెలిపారు. ప్రజల ఇబ్బందులపై స్పందించిన ఆయన మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నతాధికారులతో మాట్లాడి, వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని సూచించారని పేర్కొన్నారు. పైపులైన్ నిర్మాణం పూర్తయితే ఆయా కాలనీల ప్రజలకు వరద ముంపు నుంచి గణనీయమైన ఉపశమనం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యను గుర్తించి, పరిష్కారం కోసం చొరవ తీసుకుని నిధులు మంజూరు చేయించడంలో కృషి చేసిన మధుయాష్కి గౌడ్‌కు సాహెబ్‌నగర్, బి.ఎన్.రెడ్డినగర్ డివిజన్ల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాహెబ్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేతావత్ రమేష్‌నాయక్, ఎస్సీ సెల్ చైర్మన్ భవాని సరస్వతి, సీనియర్ నాయకులు చంద్రకాంత్ గౌడ్, పాటి రాంబాబు గౌడ్, శంకర్ నాయక్, పారంద స్వామి, చిత్తరంజన్, రామకోటి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కిస్మత్‌పూర్‌లో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుకు చర్యలు

- **ప్రమాదాల నివారణకు అవసరమైన ప్రాంతాలను**
- **పరిశీలించిన ట్రాఫిక్ పోలీసుల బృందం**



రాజేంద్రనగర్, విశాల భారతి : ప్రజల భద్రతకు, రోడ్డు ప్రమాదాల నివారణకు కిస్మత్‌పూర్‌లో నూతన స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుకు చర్యలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా రెండు వారాల క్రితం సామాజిక సేవకుడు నీరుడు పవన్ సాయి రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్‌చార్జి ఏసీపీ, శంషాబాద్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. కిస్మత్‌పూర్ పరిధిలో వాహనాల రాకపోకలు అధికంగా ఉండటంతో పాటు, వాహనదారులు వేగంగా ప్రయాణించడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రజల భద్రత దృష్ట్యా అవసరమైన ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను కోరారు. ఈ వినతిపై స్పందించిన ట్రాఫిక్ పోలీసు అధికారులు మంగళవారం పవన్ సాయితో కలిసి కిస్మత్‌పూర్‌లోని సంబంధిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాల్సిన ప్రదేశాలను పరిశీలించి, అవసరమైన ప్రాంతాలను గుర్తించారు. ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించడంతో పాటు రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు ఎంతో అవసరమని ఈ సందర్భంగా స్థానికులు అభిప్రాయపడ్డారు. గుర్తించిన ప్రాంతాల్లో వీలైనంత త్వరగా స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు పూర్తయ్యేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ కృషి చేస్తామని నీరుడు పవన్ సాయి తెలిపారు.

మణికొండ హుడా కాలనీలో వరద నీటి డ్రైన్లను శుభ్రం చేస్తున్న హైడ్రా సిబ్బంది



రాజేంద్రనగర్, విశాల భారతి : మణికొండ మున్సిపల్ పరిధిలోని తానాషా నగర్, హుడా కాలనీ ఎంఐజీ ప్రాంతాల్లో ఇసుక, కంకరతో పూడుకుపోయిన వరద నీటి కాలువలను (స్టార్మ్ వాటర్ డ్రైన్లు) మంగళవారం హైడ్రా సిబ్బంది శుభ్రం చేసే పనులు చేపట్టారు. ఈ పనులను సంఘసేవకులు మహమ్మద్ ఇక్బాల్, సుగుణ రాజుతో పాటు సీనియర్ జర్నలిస్టు తిప్పరాజు రమేష్ బాబు పర్యవేక్షించారు. పనులు సక్రమంగా జరిగేలా సిబ్బందికి పలు సూచనలు చేస్తూ అవసరమైన సహాయ సహకారాలు అందించారు. తెలంగాణలోనే ప్రతిష్ఠాత్మకమైన నివాస ప్రాంతాల్లో ఒకటిగా పేరుగాంచిన మణికొండ హుడా కాలనీలో ప్రతి వర్షాకాలం వరద నీటి సమస్య తీవ్రంగా మారుతోంది. భారీ వర్షాలు కురిసిన సమయంలో డ్రైన్లలో నీరు సక్రమంగా ప్రవహించకపోవడంతో కాలనీలోని ఇళ్లలోకి వరద నీరు చేరి నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో వర్షాకాలం వచ్చిందంటే చాలు హుడా కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రస్తుతం హైడ్రా సిబ్బంది డ్రైన్లలో పేరుకుపోయిన ఇసుక, కంకరను తొలగిస్తున్నప్పటికీ, శాశ్వత పరిష్కారం కోసం సమగ్ర చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా మూడు కొత్త స్టార్మ్ వాటర్ డ్రైన్ల నిర్మాణంతో పాటు గతంలో నిర్మించిన వరద నీటి కాలువలకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, ఇంజినీరింగ్ విభాగం ఉన్నతాధికారులు హుడా కాలనీలో నెలకొన్న వరద ముంపు సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని కాలనీ నివాసితులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రతి వర్షాకాలంలో ఇళ్లలోకి నీరు చేరి ఆస్తి నష్టం, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నుంచి తమను కాపాడాలని, శాశ్వత ప్రాతిపదికన వరద నీటి పారుదల వ్యవస్థను మెరుగుపరచాలని కోరుతున్నారు.

జాతీయ యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో జక్కిడి శివచరణ్ రెడ్డి


- **ఢిల్లీలో ఇందిరా భవన్‌లో నిర్వహించిన సమావేశానికి హాజరు**



విశాలభారతి, ఎల్బీనగర్ : న్యూఢిల్లీలోని ఇందిరా భవన్‌లో జాతీయ యువజన కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మణిశర్మ, జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ అధ్యక్షతన నిర్వహించిన జాతీయ యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ సంస్థాగత బలోపేతం, యువత భాగస్వామ్యం, పార్టీ కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. ఈ నెల 1న న్యూఢిల్లీలో నిర్వహించిన ర్యాలీలో తెలంగాణ యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేయడంపై జాతీయ నాయకులు మణిశర్మ, ఉదయ్ భాను చిబ్ ప్రత్యేకంగా అభినందించారు. యువజన కాంగ్రెస్ శ్రేణుల చురుకైన భాగస్వామ్యాన్ని ప్రశంసించారు. ఈ సమావేశంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర సహ ఇన్‌చార్జులు భవ్య, రోషిణితో పాటు రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దీపక్ ప్రజ్ఞా, పొన్నం తరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమ్మె నోటీసు

- **కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలి...ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత కల్పించాలి**
- **సీఐటీయూ జిల్లా నాయకుడు ఇ. నర్సింహ డిమాండ్**



విశాలభారతి, అబ్దుల్లాపూర్‌మెట్ : ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ నాయకులు, ఆశా వర్కర్లు అబ్దుల్లాపూర్‌మెట్ పీహెచ్‌సీ డాక్టర్ ప్రియాంకకు సమ్మె నోటీసు అందజేశారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకుడు ఇ. నర్సింహ మాట్లాడుతూ.. ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. వచ్చే నెల 15వ తేదీన సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు. సమ్మెకు ముందే ప్రభుత్వం కార్మిక సంఘాలతో చర్చలు జరిపి, ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సత్యనారాయణ, గుండె శివకుమార్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పుల ఉప్పయ్య జీవితం స్ఫూర్తిదాయకం

- **సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**



మోతె, విశాలభారతి: సమ సమాజ నిర్మాణం కోసం ఉప్పుల ఉప్పయ్య ఎంతో కృషి చేశారని ఆయన జీవితం స్ఫూర్తిదాయకం అని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన డీవైఎఫ్ఐ మాజీ జిల్లా నాయకుడు ఉప్పుల ఉప్పయ్య సంతాప సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన ఉప్పుల ఉప్పయ్య అనేక కష్ట నష్టాలను ఎదుర్కొంటూ జీవితాంతం కమ్యూనిస్టుగా జీవించారని కొనియాడారు. సమాజంలో మార్పు రావాలంటే ప్రతి ఒక్కరికీ విద్య అందాలని ముఖ్యంగా పేద కుటుంబాల పిల్లలు చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన నిరంతరం తపించేవారని తెలిపారు. అనేక మంది విద్యార్థులకు చదువు చెప్పి విద్యావంతులుగా తీర్చిదిద్దారని , ఆయన కృషి , ప్రోత్సాహంతో పలువురు విద్యార్థులు నవోదయ పాఠశాలలు , గురుకులాల్లో ప్రవేశాలు పొంది ఉన్నత స్థాయికి ఎదిగారని గుర్తుచేశారు. ఎంతోమంది జీవితాల్లో విద్య ద్వారా వెలుగులు నింపిన వ్యక్తి ఉప్పయ్య అని అన్నారు. డీవైఎఫ్ఐ మోతె మండల అధ్యక్షుడిగా, కార్యదర్శిగా, జిల్లా కమిటీ సభ్యుడిగా ఉప్పయ్య బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్వహించారని పేర్కొన్నారు. ఈ దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికీ విద్య, వైద్యం, ఉపాధి అందాలని పోరాటాలు చేసిన ప్రజా ఉద్యమ నాయకుడని కొనియాడారు. నిరుద్యోగ యువతకు తగిన ఉద్యోగ , ఉపాధి అవకాశాలు కల్పించడంలో పాలకులు విఫలమవుతున్నారని , దీనివల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటోందని ఉప్పయ్య ఆందోళన చెందేవారని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు , ఉద్యోగాలు లభించే వరకు నిరుద్యోగ భృతి అందించాలని డిమాండ్ చేస్తూ అనేక పోరాటాలు చేశారనిగుర్తుచేశారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రైతాంగం , కార్మికులు, వ్యవసాయ కార్మికుల సమస్యలపై , వారికి నష్టం కలిగించే విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించిన ప్రజా పోరాటాల్లో ఉప్పుల ఉప్పయ్య చురుకుగా పాల్గొన్నారని అన్నారు. పేదలు , కార్మికులు , రైతులు , వ్యవసాయ కార్మికులు , నిరుద్యోగ యువత హక్కుల సాధన కోసం తన శక్తిమేరకు కృషి చేశారని తెలిపారు. వ్యక్తిగత జీవితంలో అనేక కష్టాలు ఎదురైనా ప్రజా సమస్యలపై పోరాటాన్ని వీడకుండా, కమ్యూనిస్టు సిద్ధాంతాలకు కట్టుబడి చివరి వరకు జీవించారని పేర్కొన్నారు. ఉప్పుల ఉప్పయ్య మరణం సీపీఎం పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య ద్వారా పేదల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే ఆయన ఆశయం, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఉప్పయ్య ఆశయాలను కొనసాగించడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని, ప్రతి ఒక్కరికీ విద్య, వైద్యం, ఉపాధి అందే సమాజ నిర్మాణం కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సిపిఎం గ్రామ కార్యదర్శి కాంపాటి శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ సంతాప సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, సిపిఎం మండల కమిటీ సభ్యులు కిన్నెర పోతయ్య, దోస పాటి శ్రీను, చర్లపల్లి మల్లయ్య, ఎర్ర బోయిన మల్సూర్, గుంటగాని ఏసు, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి వెలుగు మధు, సిరికొండ మాజీ ఎంపీటీసీ కాంపాటి వెంకన్న, ఎం సిపిఐ (యూ) జిల్లా నాయకులు వీరి వీరన్న , నాయకులు జిల్లపల్లి నాగయ్య , పొడపంగి ఈదయ్య , కాంపాటి గురవయ్య , మీసాల వెంకన్న , బానోతు గోలియా, రమేష్,కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి చేయూత




- **రూ.50 వేల విలువైన సౌండ్ సిస్టమ్ విరాళం**

రాజేంద్రనగర్, విశాలభారతి : తాను విద్యాబుద్ధులు నేర్చుకుని, సమాజంలో గౌరవంగా జీవించేందుకు బాటలు వేసిన పాఠశాలకు తనవంతుగా ఏదైనా చేయాలనే మంచి ఆలోచనతో ఓ పూర్వ విద్యార్థి ముందుకు వచ్చారు. ప్రేమావతిపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి మంగలారం బాబురావు పాఠశాల అభివృద్ధిలో భాగంగా రూ.50 వేల విలువైన సౌండ్ సిస్టమ్‌ను విరాళంగా అందజేశారు. ప్రస్తుతం ప్రభుత్వ సంస్థలో ప్రైవేటు ఉద్యోగిగా పనిచేస్తున్న బాబురావు తనకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాల రుణం తీర్చుకోవాలనే సంకల్పంతో ఈ విరాళాన్ని అందించారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం పూర్వ విద్యార్థులు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు తనవంతు సహకారం అందించారు. ఈ మేరకు మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మునీరాబేగంకు రూ.50 వేల విలువైన సౌండ్ సిస్టమ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు బాబురావును అభినందించారు. చదువుకున్న పాఠశాలను మరచిపోకుండా, అక్కడ చదువుతున్న విద్యార్థుల అవసరాలను గుర్తించి సహాయం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాలలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పి. మల్లేష్ యాదవ్, గోల్కొండ రాజు కుమార్, ఎడ్లకాడి సూర్యం, చంద్రశేఖర్, బి.ఆర్. సుమన్, సురేష్, మోజెస్, నరేష్, ఎడ్లకాడి రవి, కవ్వగూడెం జనార్ధన్, చిలుకూరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు దాసరి సరిత, గాయత్రి, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు వినోదతో పాటు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.1.50 కోట్లతో సీసీ రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభం

- **మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్**
- **చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



బోడుప్పల్ విశాలభారతి: బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బోడుప్పల్ డివిజన్ రాజా లింగం కాలనీ ఫేజ్ 2లో రూ.90 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను, చెంగిచెర్ల డివిజన్ పరిధిలోని శివ దుర్గ కాలనీలో రూ.60 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తోటకూర అజయ్ యాదవ్ మాట్లాడుతూ, ప్రజల అవసరాలను గుర్తించి కాలనీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ డివిజన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, చెంగిచెర్ల డివిజన్ అధ్యక్షులు పోగుల దిలీప్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుర్రి మహేష్, అసర్ల బీరప్ప ,వైస్ ప్రెసిడెంట్ రసాల కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్, కొత్త చందర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు బ్రహ్మన్న గౌడ్, కాంగ్రెస్ నాయకుల చేసిన కుర్రి శివ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

పశుసంపదే రైతుకు అసలైన పెట్టుబడి

- **పశువుల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**
- **పాడి పశువులు, గొర్రెలు, మేకల పెంపకంతో రైతులకు అదనపు ఆదాయం**
- **సర్పంచ్ నీలా సైదులు నాయక్**



మరిపెడ విశాలభారతి: గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పశుసంపద కీలక పాత్ర పోషిస్తోందని, రైతులు వ్యవసాయంతో పాటు పశుపోషణపై కూడా దృష్టి సారించాలని సర్పంచ్ నీల సైదులు సూచించారు. మరిపెడ మండలం గిరిపురం గ్రామంలో పశువుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, వాటి సంరక్షణ, పోషణపై రైతులకు అవగాహన కల్పించారు. పశువులకు సకాలంలో వైద్య పరీక్షలు చేయించడం, అవసరమైన టీకాలు వేయించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. పాడి పశువులు, గొర్రెలు, మేకల పెంపకం గ్రామీణ కుటుంబాలకు అదనపు ఆదాయ వనరుగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పశువుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, మహిళలు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన

- **కొత్త మీటర్ల జారీపై అధికారులను నిలదీసిన బీజేపీ నాయకులు**
- **లో-వోల్టేజీ సమస్యలు, కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు, కేబుల్ వైర్ల మార్పిడికి డిమాండ్**



విశాల భారతి, ఎల్బీనగర్ : సరూర్‌నగర్ సర్కిల్ పరిధిలోని కాలనీల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బీజేపీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు విద్యుత్ అధికారులను డిమాండ్ చేశారు. సరూర్‌నగర్ సర్కిల్ పరిధిలో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల దినోత్సవ అవగాహన సదస్సులో ఎల్బీనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి సామ రంగారెడ్డి, బి.ఎన్.రెడ్డినగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి పాల్గొని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వైదేహి నగర్, ఎస్‌కేడీ నగర్, బి.ఎన్.రెడ్డినగర్, సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్, శ్రీపురం కాలనీ, శ్రీరామ్‌నగర్, దుర్గా సాయి నగర్ కాలనీల్లో అనుమతులు లేవనే కారణంతో కొత్త విద్యుత్ మీటర్ల జారీని నిలిపివేయడంపై నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. కష్టపడి ఇళ్లు నిర్మించుకున్న సామాన్య ప్రజలకు విద్యుత్ కనెక్షన్లు అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. నిబంధనలకు అనుగుణంగా అర్హులైన వారికి కొత్త విద్యుత్ మీటర్లు మంజూరు చేసి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాలనీల్లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బిల్లుల వ్యత్యాసాలను సరిచేయాలని, లోవోల్టేజీ సమస్యల నివారణకు అవసరమైన చోట కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రమాదకరంగా వేలాడుతున్న కేబుల్ వైర్లను మార్చి ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలని, నిర్లక్ష్యం కొనసాగితే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి సామ రంగారెడ్డి, తాజా మాజీ కార్పొరేటర్లు మొద్దు లచ్చి రెడ్డి, కళ్లెం నవజీవన్ రెడ్డి, కొప్పుల నరసింహారెడ్డితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, బీజేపీ నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ నందివనపర్తిలో ఘనంగా ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ మేళా

- **సృజనాత్మక కళాత్మక నైపుణ్యాలు**
- **ఆత్మవిశ్వాసం విద్యార్థులకు చాలా అవసరం**



విశాలభారతి ఇబ్రహీంపట్నం: రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ నందివనపర్తిలో ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ మేళా ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రతిబింబించేలా వివిధ రకాల కళాకృతులు, కాగితపు పూలు, అలంకరణ వస్తువులు, పెన్ స్టాండ్లు, వినూత్న నమూనాలు, చిత్రలేఖనాలను ప్రదర్శించారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన కళాకృతులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ మేళా ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, కళాత్మక నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, నూతన ఆలోచనా విధానం పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రతిభను అభినందించి, ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. పీఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ మేళా విద్యార్థులకు ఆచరణాత్మక అభ్యసనానికి మంచి వేదికగా నిలిచిందని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్నా బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి

- **10 వేల రూపాయలు ఆర్థిక సహాయం**



విశాలభారతి, ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని నాగన్ పల్లి నివాసి అయిన మేడిబాయ్ రజిత తండ్రి మైసయ్య. ఈ అమ్మాయిని యాచారం మండలం చింతుల గ్రామానికి చెందిన అక్కని సంజీవ కు ఇచ్చి వివాహం చేశారు. సంజీవ కూలి పని చేసేవాడు పని చేసే క్రమంలో సిమెంటు బ్యాగు మూసుకుంటూ బిల్డింగు మెట్లు ఎక్కుతుండగా కండ్లు తిరిగి కిందపడటంతో బలమైన గాయాలు కావడంతో గాంధీ ఆసుపత్రిలో చేర్చారు. తలకు తీవ్రమైన గాయమై కోమల్లోకి వెళ్లిపోయాడు. 15 రోజుల తర్వాత చనిపోయాడు. అదే సమయంలో ఈ అమ్మాయి కూడా కోటి హాస్పిటల్ లో మూడో బిడ్డకు జన్మనిచ్చి ఆసుపత్రిలోనే ఉన్నది, భర్త చనిపోయిందు తెలియగానే డెలివరీ అయిన రెండు రోజు తన ఇంటికి డిశ్చార్జి చేసి తీసుకెళ్లడం జరిగింది. అక్కడ కార్యక్రమాలు అన్ని చేసిన తర్వాత పుట్టింటికి వచ్చారు. ఈ అమ్మాయికి అమ్మ లేదు నాన్న వృదుడు కుటుంబం దిక్కు తోచని స్థితిలో ఉన్నందున ఈ విషయం బూడిద రామిరెడ్డి తెలియడంతో మనసు చలించి మానవత్వంతో వారి కుటుంబానికి తన వంతు సహాయంగా 10వేల రూపాయలను అందజేశారు. కుటుంబ సభ్యులు బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోల్కంపల్లి నాగంపల్లి మాజీఎంపీటీసీ మంగ రవీందర్ ఉప సర్పంచ్ కావలి వెంకటేష్. బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు ఏదుల అంజయ్య ప్రధాన కార్యదర్శి నిట్టు ఐలయ్య వార్డు మెంబర్ దారు శరత్ చందు. పి. రాకేష్ పి. స్వామి యాదగిరి. బల్ రాజు. తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు సువర్ణ అవకాశం

- **డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ**

విశాలభారతి, భూపాలపల్లి ప్రతినిధి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోడిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగ యువతలో ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించి, మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టీ ఏ ఎస్ కే), లర్నెట్ స్కిల్స్ సంయుక్త ఆధ్వర్యంలో గీత , ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమానికి డిగ్రీ పూర్తి చేసిన 18 నుంచి 29 సంవత్సరాల వయస్సు గల యువత అర్హులని పేర్కొన్నారు. శిక్షణ వ్యవధి 30 రోజులు ఉంటుందని తెలిపారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ద్వారా ధ్రువీకరణ పత్రాలు అందజేయడంతో పాటు, శిక్షణ అనంతరం ప్రత్యేక ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా ప్రతి అభ్యర్థికి రూ.1,500/విలువైన లర్నర్ కిట్‌ను ఉచితంగా అందజేయనున్నారు.



ఆ తరహా పాత్రలు చేసే సత్తా మాలో ఉంది

స్త్రీ వాదాన్ని బలంగా వినిపించే బాలీవుడ్ కథానాయికల్లో కృతి సనన్ ముందు వరుసలో ఉంటుంది. సినీ పరిశ్రమలో స్త్రీలపై వివక్ష అనే అంశంపై ఆమె పలుమార్లు స్పందించారు కూడా. తాజాగా ప్రేక్షకులను థియేటర్లకు తెచ్చే సత్తా హీరోయిన్లకు కూడా ఉందని, కేవలం అగ్ర హీరోలతో మాత్రమే అధిక బడ్జెట్‌లు పెట్టి సినిమాలు తీసే సంస్కృతి నుంచి మేకర్స్ బయటకు రావాలని కృతి సనన్ అన్నారు. ఇటీవల ఓ ప్రైవేటు వేడుకలో ఆమె మాట్లాడుతూ 'పఠాన్, ధురంధర్ లాంటి భారీ బడ్జెట్ యాక్షన్ సినిమాలను మహిళా ప్రధాన పాత్రలతో తెరకెక్కించినా జనం ఆదరిస్తారు. అలాంటి పాత్రల్ని చేయడానికి మేం సిద్ధంగా ఉన్నాం. తీయడానికి నిర్మాతలకు ధైర్యం ఉందా?' అని కృతి సనన్ ప్రశ్నించారు. నిర్మాతలు ధైర్యం చేసి, తమ లాంటి హీరోయిన్లతో భారీ కమర్షియల్ సినిమాలు నిర్మించగలిగితే.. వాటిని తమ భుజస్కంధాలపై విజయవంతంగా మోయగలిగే శక్తి తమకుందని కృతి సనన్ చెప్పారు. కృతి సనన్ మాటలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశమయ్యాయి.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gangarapu Vijay. RNI No APTEL/2010/32877.